నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 30 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com | 1

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నవ తెలంగాణ సిద్దిపట కలెక్టరేట్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి, పెంచిన వేతనాలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే ఇవ్వాలని సీఐటీ యూ జిల్లా ఉపాధ్యక్షురాలు, శ్రామిక మహిళ జిల్లా కార్యదర్శి దాసరి కళావతి డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీల ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ బాల లక్ష్మి నాయకులు బైరెడ్డి నీలారెడ్డి, భాషయ్య పోశవ్వ పాల్గొన్నారు.

లారీ బైక్ ఢీ.. ఒకరి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు
- హైదరాబాద్ హాస్పిటల్ కి తరలింపు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

అతివేగంగా అజాగ్రత్తగా లారీ నడుపుతూ బైక్ పై ఉన్న వ్యక్తులను డ్రైవర్ ఢీకొట్టడు.ఈ సంఘటన గజ్వేల్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టాచ్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక సీఐ జాన్ రెడ్డి కథనం ప్రకారం.. గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గజ్వేల్ పట్టణని అవసరాల నిమిత్తం వచ్చారు. అక్కడి నుండి ఎన్టీఆర్ స్టాచ్ వద్దకు చేరుకునే సమయానికి అక్కడ వేగంగా వచ్చి యూటర్న్ తీసుకుంటున్న లారీ బైక్ ని ఢీకొనడంతో బండి సాయికిరణ్(22), బండి సంతోశ్ కు తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు వెంటనే ఘటన స్థలం నుండి వారిని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. యశోద హాస్పత్రిలో చికిత్స పొందుతూ సాయికిరణ్ చెందాడు. మరో వ్యక్తి సంతోష్ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనకు సంబంధించిన లారీని డ్రైవర్ అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు సిఐ జాన్ రెడ్డి తెలిపారు.

రైతు రుణమాఫీని వేగంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవ తెలంగాణ సిద్దిపేట్ కలెక్టరేట్

రైతు రుణమాఫీని వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులతో రైతుల రుణమాఫీ ప్రక్రియ, కొత్త రుణాల పంపిణీ గురించి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మెనేజర్ సత్యజిత్, డిఎఓ శివప్రసాద్, డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్యా, ఎస్బిఐ ఆర్ఎం అరుణ జ్యోతి, యుబిఐ ఆర్ఎచ్ వికాస్, ఎపిజివిబి ఆర్ఎం ఉదయ్ కిరణ్, బ్యాంకు రిజనల్ అధికారులు, మెప్మా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు చింతమడకలో బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభం

పాల్గొననున్న మంత్రి హరీష్‌రావు





నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని చింత మడక గ్రామంలో బిసి రెసిడెన్షియల్ పాఠశాల ప్రారం భోత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి హరీష్ రావు పాల్గొంటారని సర్పంచ్ హంసకేతన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నవతెలంగాణ తో మాట్లాడుతూ బిసి రెసిడెన్షియల్ పాఠశాల ప్రస్తుతం పొన్నాల పరిధిలో తాత్కాలిక భవనం లో బోధన నిర్వహిస్తున్నారని ఇప్పుడు కార్పొరేట్ స్థాయిలో ఉండే విధంగా చింతమడకలో బిసి రెసిడెన్షియల్ స్కూల్ రూ, 10కోట్లతో శాశ్వత భవనం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని రేపు పాఠశాల మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభిస్తారని గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. చింతమడక లో రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయడం మంత్రి హరీష్ రావుకు, సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీహరి గౌడు, ఎంపీపీ శ్రీదేవికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉప సర్పంచ్ మోత్కు రవి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

వైష్ణవి ఆరోగ్యానికి అండగా మంత్రి



నవతెలంగాణ కొండపాక

కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన చిలు ముల నర్సింలు కూతురు వైష్ణవి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని కొండపాక మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లాడు. మంత్రి హరీష్ రావు వైద్య ఖర్చుల నిమిత్తం రెండున్నర లక్షల వరకు ఎల్ఓసిని వైష్ణవి తండ్రి నర్సింలు కు అందజేశాడు. అండగా నిలిచిన మంత్రి హరీష్ రావుకు బిఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్, వైష్ణవి తండ్రి నర్సింలు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

8న గొల్ల కుర్మ- హక్కుల గర్జన సభ



నవతెలంగాణ దుబ్బాక రూరల్

గొల్ల కుర్మల హక్కుల సాధన కోసం చేపట్టనున్న గొల్ల కుర్మ- హక్కుల గర్జన సభ సమావేశాన్ని నియోజకవర్గ స్థాయి గొల్ల కుర్మల విజయవంతం చేయాలని దుబ్బాక నియోజవర్గ స్థాయి గొల్ల కుర్మలు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట్ భూంపల్లి మండల కేంద్రంలోనీ ఎస్బిఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఆకారం రాజు యాదవ్ ఆధ్వర్యంలో దుబ్బాక నియోకవర్గస్థాయి గొల్లకుర్మల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కుర్మల కు చేస్తున్న అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ఈ నెల 8 న దుబ్బాక నియోకవర్గస్థాయి గొల్ల కుర్మల హక్కుల సాధన కై తలపెట్ట నున్న గొల్ల కుర్మల - హక్కుల గర్జన బహిరంగ సభ ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఉడుత మల్లేశం, యాదమల్లు కురుమ ఐతం మల్లయ్య, మల్లయిపల్లి గోపాల్, ఆకారం రాజు, కురుమ లోకేష్ భూంపల్లి, వెంకటేశం యాదవ్, బొడ్డు మధు, పోచయ్య, రుద్రారం శ్రీశేలం, నగరంరాజు,మోతె రాజు, చిట్టాపూర్ నవీన్ ఉన్నారు

బలహీన వర్గాల దళితుల వ్యతిరేకి బీజేపీ



నవ తెలంగాణ- గజ్వేల్

సీఎం కేసీఆర్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా కుర్ర సత్యనారాయణను నియమించి గవర్నర్‌కు ఫైల్ పంపించారని గజ్వేల్ ఆత్మ డైరెక్టర్ కూరాకుల సాయి అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కుర్ర సత్యనారాయణ కార్మిక నాయకునిగా ఎన్నో సేవలు అందించి ఎమ్మెల్యేగా 1999 నుంచి 2004 వరకు సంగారెడ్డి ప్రజలకు సేవలు అందించిన నాయకునిగా గుర్తింపు పొందినట్లు గుర్తు చేశారు. కుర్ర సత్యనారాయణ పేరును గవర్నర్ తిరస్కరించడాన్ని ఖండిస్తున్నమని అన్నారు. గవర్నర్ తీరు బాగాలేదని ఆయన అన్నారు. .దళితుల పట్ల బీజేపీ చేస్తున్న వ్యతిరేక చర్యలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

ఉత్సాహంగా అమృత కలశ యాత్ర



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లో 'అమృత కలశ యాత్రను ఉపాధ్యాయులు శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అవరణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మువ్వన్నేల జాతీయ పతాకాన్ని చేతబూని ప్రధాన రోడ్డుగుండా భారీ ర్యాలీ చేపట్టారు. మేరీ మాటి మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా అమృత కలశ యాత్ర చేపట్టామని, స్వాతంత్ర్య సమరయోదుల పోరాటాలను స్మరించుకోవాల్సిన అవశ్యకత అందరిపైన ఉందని ప్రధానోపాద్యాయుడు నారోజు శంకరా చారి అన్నారు.

స్వామినాథన్ కమిటీ సిఫార్సులను పార్లమెంటులో ఆమోదించాలి



నవతెలంగాణ వర్గల్

హరిత విప్లవ సృష్టికర్త, వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ మృతి రైతుల అభ్యున్నతికి తీరనిలోటని వర్గల్ మండల రైతు బంధు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో హరిత విప్లవానికి నాంది పలుకుతూ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన స్వామినాథన్ మృతి పట్ల రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నట్లు స్పష్టం చేశారు. కరువు రాకుండా శాశ్వత నిర్మూలనకు నాంది పలికిన ఆయన దేశాన్ని ఆహార భాండాగారంగా నిలిపినట్లు తెలిపారు. మెజారిటీ ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ అభివృద్ధికి స్వామినాథన్ శ్రమించి బలమైన పునాది వేస్తూ కొత్త వంగడాలను సృష్టించి దేశంలో ఆహార ధాన్యాల కొరత లేకుండా తీర్చిదిద్దినట్లు అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను వెంటనే పార్లమెంటులో ఆమోదింప చేయాలన్నారు. రైతుకు న్యాయం చేయడమే ఆయనకు ఘనమైన నివాళి అన్నారు.

ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలి

















- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి

వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్‌ను పెర్మనెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు అని అన్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రెనింగులు పొందారు,రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పనిచేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. వీటితోపాటు గర్భిని, బాలింతలు, చిన్న పిల్లలకు, ఆశల పారితోషకాలను 18వేల కు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. పారితోషికం లేని అదనపు పనులు ఆశలతో చేయించకూడదు, టీబి స్పుటం డబ్బాలను ఆశలతో మోపించి పనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీబి , లెప్రసీ. కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. లెప్రసి సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలి అని అన్నారు. క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫాం వెంటనే ఇవ్వాలి, ఆశలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రభుత్వం, ఆశల ఆవేశానికి గురికాక తప్పదు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా నాయకురాలు వరలక్ష్మి, వీరమని, శారద, ప్రమీల, జ్యోతి, సునీత, సబిత, అరుణ, భారతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జోగిపేట : ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు నిర్ణయించి, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరుతూ శుక్రవారం అందోల్ తహసీల్దార్ ఆంటోనీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు. ఏఎన్ఎం జేఎన్ఎం పోస్టుల్లో ఆశలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదనపు పనులు చేయించాకూడదని ఆయన అన్నారు. ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి యశోద, మరియమ్మ, సంతోష, భాగ్యమ్మ, రేణుక, శిరీష, మానెమ్మ లక్ష్మి, నరసమ్మ అనసూయ, లక్ష్మి, జయప్రద పాల్గొన్నారు.

నవ తెలంగాణ - పటాన్ చెరు: ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమ్మె లో భాగంగా 5వ రోజు శుక్రవారం పటాన్ చెరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం తహసిల్దార్ భాస్కర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు.ఆశా వర్కర్ల కు పని భారం విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు.ఫిక్స్ డ్ వేతనం 18 వేలు నిర్ణయించి,అమలు చేయాలని అన్నారు.ప్రస్తుతం వారికి 9 వేల పారితోషకం వస్తుందన్నారు.నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని వచ్చే వేతనాలు కుటుంబ పోషణకు సరిపోవడం లేదని వాపోయారు.ఆశా వర్కర్ల కు పి ఎఫ్, ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆశా వర్కర్ల కు హెల్త్ కార్డులు,ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు, ఆశా లకు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ కింద 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.డిమాండ్ల సాధన కోసం అనేక సందర్భాల్లో విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేక పోవటంతో తప్పని పరిస్థితుల్లో సమ్మె కు వెళ్ళడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు గీత, హైమవతి, మాధవి, వైశ్నవి, వీరమని, సరిత, లక్ష్మీ పాల్గొన్నారు.

నవ తెలంగాణ జిన్నారం: మండల కేంద్రమైన జిన్నారంలో తమ సమస్యల సాధనలో భాగంగా ఆశ వర్కర్లు కొనసాగిస్తున్న సమ్మె శుక్రవారంతో ఐదవ రోజుకు చేరింది. ఈ మేరకు తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ జిన్నారం తాసిల్దార్ రవికుమార్ కు ఆశలు మెమొరండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సమస్యను గుర్తించి తగిన పరిష్కారాన్ని సూచించాలంటూ విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు దీక్ష శిబిరంలో సమయం కొనసాగిస్తూ అనంతరం ముకుమ్మడిగా వెళ్లి రెవెన్యూ అధికారులతో వారు తమ గోడును పిలబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మల్ల ఆశా వర్కర్ల నాగమణి నజీమా పాల్గొన్నారు.

నవతెలంగాణ - గుమ్మడిదల: ఆశా వర్కర్ల కు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు శుక్రవారం నాటికి ఆశా వర్కర్ల సమ్మె గుమ్మడిదల మండల కేంద్రంలో 5వ రోజుకు చేరుకుంది. గుమ్మడిదల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మార్వో గంగ భవానికి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ఆశా వర్కర్లకు పని భారం విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ఫిక్స్ వేతనం 18 వేలు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వారికి 9 వేల పారితోషకం వస్తుందని నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని వచ్చే వేతనాలు ఎక్కడ సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్న వారికి ప్రమాద బీమా ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఆశా వర్కర్ల కు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలకు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ కింద 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కోసం అనేక సందర్భాల్లో విన్న వించడం జరిగిందని అయినప్పటికీ పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైనందుకు తప్పని పరిస్థితుల్లో సమ్మె కు వెళ్ళడం జరిగిందని అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొన కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు అంజమ్మ, పుణ్యమ్మ,రాణి, విజయలక్ష్మి సరిత లావణ్య, నస్రీన్ ఇతరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జహీరాబాద్: పారితోషికం పేరుతో ఆశ వర్కర్ల శ్రమదోపిడికి ప్రభుత్వం పాల్పడ%శీ% హేయమైన చర్య సిఐటియు సహాయ కార్యదర్శి అన్నారు. శుక్రవారం ఆశా వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుం దని వీరికి పారితోషకాల పెరుతో, పనికి తగిన పారితోషికం అంటూ కనీస వేతనం అమలు చేయకుండా ఫిక్స్ వేతనం ఇవ్వకుండా అనేక రకాల ఇబ్బందుల పాలు చేస్తూ ఆశాలను ప్రభుత్వం శ్రమను దోచేస్తోందని, ప్రభుత్వం తక్షణమే అన్ని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ఆశాలు రాష్ట్ర వ్యాప్తంగా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న సమ్మె 5వరోజు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు వెళ్లేముందు సమస్యలపై ప్రభుత్వానికి అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోకుండా వ్యవహరించినదుకే సమ్మెలోకి ఆశాలు వెళ్లారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శశిరేఖ,అన్నమ్మ, కవిత, లక్ష్మి పాల్గొన్నారు.

నవతెలంగాణ మునిపల్లి: ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన మునిపల్లిలో శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్స్‌తో చర్చలు జరిపి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంగీత, లలిత, పుష్పలత, పావని, సునీత, జ్యోతి, అనిత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ హవేలీ ఘనపూర్: మెదక్ జిల్లాలో ఆరోగ్యశాఖలో పనిచేసే ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రతి నెల రూ.18 వేల ఫిక్స్ జీతం, ఇతర ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ హవేలీఘనపూర్ మండల ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో తహసీల్దార్ నారాయణకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సావిత్రి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సంఘం మండలం నాయకులు సరళ, వినోద రథలక్ష్మి, అనిత, శోభ, సునీత, సరోజ, స్వప్న, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ సాధన కోసం సడక్ బంద్

- గంట పాటు రాస్తారోకో ఎక్కడికక్కడ నిలిచి పోయిన వాహనాలు
- జేఏసీ నాయకులను బలవంతంగా అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన సడక్ బంద్ విజయవంతం గా ముగిసింది. చేర్యాల పట్టణ కేంద్రం తోపాటు చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల,కొమురవెల్లి మండలం మర్రి ముచ్చాల గ్రామంలోని జాతీయ రహదారి పై గంట పాటు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.వాహనాలు భారీఎత్తున నిలిచిపోవడం తో పోలీసులు రాస్తా రోకో చేస్తున్న నాయకులను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేర్యాలను రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రూపాలలో ఆందోళనలు, బంద్ లు,రాస్తారోకోలు, నిరసన దీక్షలు చేపట్టినప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

జేఏసీ నాయకుల ముందస్తు అరెస్టు

సడక్ బంద్ నిర్వహించకుండా పోలీసులు జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్.పరమేశ్వర్, సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి,మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు,ముస్త్యాల మాజీ సర్పంచ్ కొంగరి వెంకట స్వామి,మిట్టపల్లి నారాయణ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు తడక లింగం గుప్తాను ముందస్తు గా అరెస్ట్ చేసి కొమురవెల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో అందె అశోక్,ఆది శ్రీనివాస్, బూరుగు సురేష్ గౌడ్, బొమ్మగొని అంజయ్య గౌడ్, రాళ్ల బండి నాగరాజు, బుట్టి సత్యనారాయణ, బిజ్జ రాము, సనవాల ప్రసాద్, బండకింది అరుణ్ కుమార్, పోతుగంటి రామదాసు, తాడెం ప్రశాంత్, అంబాల బుచ్చి రాములు, పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, పోతుగంటి ప్రసాద్, బసవగల్ల సిద్దయ్య, దాసరి ప్రశాంత్, ఆముదాల రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కొమురవెల్లి

రెవెన్యూ డివిజన్ ఆకాంక్షను ప్రభుత్వం విస్మరిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని జేఏసీ నాయకులు అన్నారు. అక్రమ అరెస్టులు చేసి జేఏసీ ముఖ్య నాయకులను పోలీస్ స్టేషన్లో ఉంచిన ప్రజల సహకారంతో సడక్ బంద్ విజయవంతం అయ్యిందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సిపిఎం బిజెపి, కాంగ్రెస్ , తెలుగుదేశం, సిపిఐ నాయకులు స్థానిక ప్రజలతో కలిసి దుద్దెడ జనగామ ప్రధాన జాతీయ రహదారి మర్రి ముచ్చాల వద్ద సడక్ బంద్ కార్యక్రమంలో భాగంగా బైఠాయించారు. దీంతో వేలాదిగా వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి. చేర్యాలను రెవెన్యూ డివిజన్ ప్రకటించాలంటూ నాయకులు నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేర్యాల ప్రజల ఆకాంక్షను పట్టించుకోవడంలేదని రోజుల తరబడి దీక్షలు కొనసాగిన కెసిఆర్ ప్రభుత్వానికి పట్టింపు లేదని అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులు పట్టించుకోకపోతే వచ్చే ఎన్నికల్లో కాలగర్భంలో కలిసి పోతారని అన్నారు. అనంతరం చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి కొమురవెల్లి ఎస్సై నాగరాజు ధర్నా నిర్వహిస్తున్న నాయకులను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కిష్టారెడ్డి, మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్, తేలు ఇస్తారి, బాల కిషన్, మల్లేశం, సురేందర్ రెడ్డి, బిజెపి నాయకులు నియోజకవర్గ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నర్రా మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వంగ కిష్టారెడ్డి, పుల్లం బిక్షపతి, జంగని రవి, మండలంలోని పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు







జేఏసీ నాయకుల అరెస్ట్

సడక్ బంద్ కార్యక్రమంలో పాల్గొనకుండా జేఏసీ నాయకులు ఆముదాల మల్లారెడ్డి, పుర్మా ఆగం రెడ్డి, తడక లింగం, మిట్టపల్లి నారాయణ లను చేర్యాల పోలీసులు అరెస్టు చేసి కొమరవెల్లి స్టేషన్ కు తరలించారు. అంతకుముందే మండలానికి చెందిన కొయ్యడ శ్రీనివాస్, పబ్బోజు రాములు చారి, లింగంపల్లి కనకరాజు, కుడికాల బాలమోహన్, మేకల కృపాకర్, లను ఉదయమే అరెస్టు చేసి కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో ఉంచారు.

చిన్నతనం నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలి

నవ తెలంగాణ కొండపాక

విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తిని, క్రమశిక్షణను, నైతిక విలువలను అలవర్చుకోవాలని పీఎస్ఆర్ సేవా ట్రస్ట్ అధినేత పొల్కంపల్లి నరేందర్ అన్నారు. మన మట్టి మన దేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య ఆధ్వర్యంలో అమృత కలశ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయులంతా మన సహోదరులు అనే భావనతో ప్రతి ఒక్కరూ మెలగాలన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని ఆ మహానుభావుల ఆశయాలను ఆచరణలో పెడుతూ దేశ సేవకై అంకితమవ్వాలన్నారు. కుకునూరు పల్లిలో స్వచ్ఛమైన మట్టిని కలశం పాత్రలోకి తీసుకొని విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించారు. కుకునూరు పల్లి మండలం లకుడారం గ్రామంలోమేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందూరి కనకవ్వ అయిలయ్య, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ దేవీ భూపాల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత రాకుండా చూడాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

రైతుల అభివృద్ధి కోసం జిల్లాలో ఎరువుల కొరత రాకుండా, అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, టమాట, మిర్చి వంటినారు, విత్తనాలను మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారికి జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ సూచించారు. జిల్లా ప్రజా పరిషత్తు స్థాయి సంఘ సమావేశాల్లో భాగంగా 1నుండి7 వరకు అంశాలపై జిల్లా జడ్పీ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయటం జరిగిందని, ఈ సమాచారాన్ని రైతులకు అందించాలని ఆమె తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవాలని అన్నారు. జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని సంబంధిత అధికారికి సూచించారు. జిల్లాలో మత్స్యశాఖ కార్మికులకు గుర్తింపు కార్డులు అందించాలనే ఉద్దేశంతో జిల్లా మొత్తం 24 వేల మంది ఉండగా 19వేల మంది డాటా ఆన్లైన్ లో ఎంట్రీ కావడం జరిగిందని, ఇందులో 12వేల మందికి కార్డులను అందించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పనులను సక్రమంగా పూర్తి చేసే విధంగా, అందరికీ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రంగనాయక సాగర్ పర్యాటక ప్రాంతంగా జాతీయస్థాయిలో ఉత్తమ పర్యటక గ్రామంగా చంద్లాపూర్ ఎంపికైన సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలయ్యే విధంగా విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారాన్ని అందించే విధంగా సీఎం చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఈ పథకం సక్రమంగా అమలయ్యే విధంగా దృష్టి సారించి విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా వ్యవసాయంలో నూతన సంస్కరణ తీసుకువచ్చి పరిశోధన చేసి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తించబడిన స్వామినాథన్ మరణం పట్ల సభ్యులందరూ మౌనం పాటించి నివాళులర్పించారు. సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , జడ్పీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, జడ్పీ సీ.ఈ ఓ, జెడ్పిటిసిలు కవిత, లక్ష్మి , సుధాకర్ రెడ్డి, భూక్య మంగ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలపై అన్ని పార్టీల చిన్నచూపు

నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను చిన్న చూపు చూస్తూ మాదిగల ప్రాధాన్యతను తగ్గిస్తున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ మాలలకు అధిక ప్రాధాన్యత నిస్తూ చేస్తున్న అన్ని రాజకీయ పార్టీలకు చురక తప్పదని డిమాండ్ చేశారు. మాదిగ కులాన్ని అగౌరవపరిస్తే చూస్తూ ఊరుకోబోమని పార్టీలు వేరైనా మా మాదిగలంతా ఒకటేనని తెలిపారు. అన్ని పార్టీలు మాదిగ, మాదిగ ఉపకులాలను బ్యానర్లు కట్టడానికి కరపత్రాలు పంచడానికి ర్యాలీలు, ధర్నాలు చేయడానికి ఉపయోగించుకుంటున్నారు. మాదిగ జాతిని వాడుకొని ఓటు బ్యాంకుగా చేసుకుంటున్నారే తప్ప చట్టసభల్లో మాదిగ జనాభా దమాషా ప్రకారం సీట్లు కేటాయించడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు, మండల ప్రచార కార్యదర్శి వడ్లూరి రాజనర్సు, పుల్లూరు గణేష్, ములుగు శంకర్, లింగంపల్లి నరసింహులు, దేవులపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా అండూర్ బీటీ రోడ్డు పనులు



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని సోలక్ పల్లి నుండి అండూరు మీదుగా కంజర్ల వరకు బీటీ రోడ్డు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గతంలో గుంతల మయంగా మారిన అండూర్ రోడ్డు,చినుకు పడితే చిత్తడే అనే శీర్షికలతో నవతెలంగాణ దినపత్రికలో వార్తలు ప్రచురితమైన నేపథ్యంలో రోడ్డు మరమ్మతు పనులు చేపడుతుండడం తమకు ఆనందంగా ఉందంటూ అండూరు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మొత్తం ఎనిమిది కిలోమీటర్ల మేరకు సూలపల్లి నుండి వయా అండూర్ మీదుగా కంజర్ల వరకు ఒక కోటి 58 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయని సంగారెడ్డి ఆర్ అండ్ బి సబ్ డివిజన్ డిప్యూటీ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. ఈ మేరకు రోడ్డు పనులను ఆయన ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ప్రజలకు సౌకర్యవంతంగా రోడ్డును బీటీ మరమ్మత్తులు చేపడుతున్నందుకు ఆర్ అండ్ బి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

నిలబెడదాం.. గెలిపిద్దాం

- నేటి ఎస్ఎంఆర్ యువసేన మహా పాదయాత్రను విజయవంతం చేయండి
- మహా పాదయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పటాన్‌చెరు: ఎస్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్‌ను పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెడుదాం గెలిపిద్దాం అనే నినాదంతో చేపట్టే మహా పాదయాత్రను విజయవంతం చేద్దామని ఎస్ఎంఆర్ సభ్యులు పిలుపునిచ్చారు. శుక్రవారం పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువసేన సభ్యులు వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం జాతీయ రహదారి నుండి బీరంగుడా మల్లికార్జున ఆలయం వరకు నీలం మధు ముదిరాజ్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా, బహుజన బిడ్డగా నిలబెట్టి గెలిపించుకుందామని మహా పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. మహా పాదయాత్రకు పటాన్ చెరు నియోజకవర్గం నుండి ప్రజలు, యువత భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఎస్ఎంఆర్ యువసేన పిలుపునిచ్చింది.

అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైంది కాదు



















నవతెలంగాణ-జోగిపేట

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శుక్రవారం 19వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా జోగుపేటలో అంగన్వాడి కార్యకర్తలు భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు ఇందిరా, శేఖమ్మ, పార్వతి, స్వరూప, శశికళ, శోభారాణి, హిమబిందు, అరుణ, జయమ్మ, బాలమణి, ఈశ్వరమ్మ, సాయమ్మ, సుమిత్ర, ప్రమీల, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడీ ఉద్యోగులపై అధికారుల వేధింపులు ఆపాలని, సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి మాట్లాడుతూ అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వం స్పందించి, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిస్కారం కోసం కృషి చేసి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి అని అన్నారు. కనీస వేతనం 26 వేలు చెల్లించాలి అని అన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలి అని అన్నారు.ప్రభుత్వం పెంచిన వయోపరిమితిని 60 సం, లకు కుదించాలన్నారు. రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కు 10 లక్షలు, ఆయాలకు 5 లక్షలు, మట్టి ఖర్చులకు 50 వేలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు శశికళ, రజిత, విజయ, లక్ష్మి, సమీరా, వేగం, విజయ, లక్ష్మి, మంజుల, సుజాత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కంది

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు గత ఇరవై రోజుల నుంచి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ శుక్రవారం వినూత్నంగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, వీధి వ్యాపారుల దగ్గర భిక్షాటన చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో, దుకాణాలలో, వ్యక్తుల వద్దకు తిరుగుతూ వినూత్న రీతిలో అంగన్వాడీలు శుక్రవారం భిక్షాటన చేశారు. తహసిల్దార్ కార్యాలయం వైపు వచ్చిన తెల్లాపూర్ కౌన్సిలర్ భరత్ రూ.20 వేలు అందించి వారి పోరాటానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కౌన్సిలర్ భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అంగన్వాడి రామచంద్రాపురం సెక్టార్ లీడర్లు కల్పన, షమాదేవి తదితరులు మాట్లాడుతూ గత 19 రోజులుగా మేము సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ,పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో సామరస్యంగా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం రెచ్చగొడుతూ అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొడుతూ బెదిరింపులకు గురి చేస్తూ అరెస్టులు, లాటి చార్జీలు చేయడం దుర్మార్గమని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ, గర్భిణీ స్త్రీలను, బాలింతలను తమ సొంత ఇంటి వారీగా చూసుకుంటూ సేవలందిస్తున్న కనీస మర్యాద ఇవ్వకుండా మా సమస్యలు పరిష్కరించడం కోసం చర్చలు జరపకుండా బెదిరింపులకు గురి చేయడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా బేషరతుగా అంగన్వాడీ యూనియన్ తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వానికి తెలిసే విధంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పార్లు విజయలక్ష్మి, మంజుల, సుజాత పాల్గొన్నారు.

నవతెలంగాణ-హత్నూర

కొన్ని రోజులుగా శాంతియుతంగా నిరసన చేస్తున్న అంగన్వా టీచర్ల సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శుక్రవారం 18వ రోజున భిక్షటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం ఇలా అనేక కార్యక్రమాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని వారు మండిపడ్డారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు జీతంలో సగం పింఛన్ అందజేయాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ఈ ఎస్ ఐ పి ఎఫ్ ఇన్సూరెన్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంగన్వాడీల ను పట్టించకపోవడంతో అప్పటి టిడిపి ప్రభుత్వం ఎలా నాశనం అయ్యిందో ఇప్పుడు తెలంగాణలో కూడా అదే గతి పడు తుందని శాపనార్థాలు పెట్టారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఇతర ప్రజా సంఘాలను కూడగట్టి పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందో ళన చేపడతామని వారిచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల కేంద్రంలో శుక్రవారం అంగన్వాడీలు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ న్యాయమైన సమస్యలు డిమాండ్ల పరిష్కార నేపథ్యంలో రోజుల తరబడిగా దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని సమ్మెను తహసీల్దార్ కార్యాలయం ముందు కొనసాగిస్తున్న క్రమంలో జిన్నారంలోని పలు వ్యాపార సంస్థలను, వీధులలో, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, నాయకుల వద్దకు తిరుగుతూ తమ గోడును వివరిస్తూ భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. ముకుమ్మడిగా భిక్షాటనకు బయలుదేరిన అంగన్వాడీల సమస్యను ఆలకిస్తూ తమకు తోచినంత సాయాన్ని పలువురు అందించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం అంగన్వాడీలు రాధిక సుజాత, నాగమణి, జయమాల, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

అంగన్వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు 19 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు సమాచారంతో తప్పుడు వాదనలు చేస్తూ అంగన్వాడీల సమ్మెను నిర్వీర్యం చేయడానికి పెద్ద ఎత్తున కుట్రలు చేయడం సరైనది కాదని అన్నారు. తక్షణమే సమ్మె విరమణకు చర్చలు జరపాలన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. శుక్రవారం మానవ హారం నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సవబితా, షాహీదా బేగం, వసీమ, సుశీలమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ-అమీన్ పూర్

అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 19వ రోజు కొనసాగిన సమ్మెలో భాగంగా అంగన్వాడీ టీచర్లు బిక్షటన చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు అమీన్ పూర్ తహసిల్దార్ కార్యాలయం తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు దుకాణాలు తిరుగుతూ అంగన్వాడి టీచర్లు భిక్షాటన చేస్తూ ప్రభుత్వ మొండి వైఖరికి వ్యతిరేకంగా తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు పలువురు మాట్లాడుతూ సామరస్యంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్బంధాన్ని కోరుకుంటున్నారని మరోవైపు అరెస్టులు లాఠీ దెబ్బలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి పరిష్కారం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో అమీన్ పూర్ మండలం అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

గత 19 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గు చేటని అంగన్వాడీలు ఆరోపించారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, వీణకుమారి, శాంతాబాయి పూలమ్మ విద్యవతి స్వరూప, అనురాధ, సత్య నిర్మల, లక్ష్మి పుణ్యవతి, శ్యామల, పద్మ, అనిత, బాలమణి, స్వరూప, లక్ష్మి నాగమణి పాల్గొన్నారు.

నేడు మాదారంలో ఎమ్మెల్యే జీఎంఆర్ పర్యటన



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలం మాదారం గ్రామంలోని కొలన్ అనంతరెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించి తలపెట్టిన గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుతున్నట్లు జిన్నారం మండలం భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు రాజేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు నాయకులు పార్టీ శ్రేణులు లబ్ధిదారులు పాల్గొంటారని రాజేష్ తెలిపారు.

రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా ఆధ్వర్యంలో గుండె దినోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని సెయింట్ ఆంథోనీస్ డిగ్రీ కళాశాలలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో సిపిఆర్ రమణ చే ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థినిలకు గుండెకు సంబంధించిన జాగ్రత్తలు గుండెపోటు వచ్చే వారికి ఎలాంటి ప్రాథమిక చికిత్స అందించాలని వాటిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం విజయ్ రెడ్డి, రోటరీ డైరెక్టర్ పూసల లింగా గౌడ్, ప్రెసిడెంట్ నాగిరెడ్డి, సెక్రటరీ ఏ. కిషన్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు చందర్, సంతోష్, భూమయ్య, సంజీవరావు, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

- తహసీల్దార్ గౌరీ వత్సల



నవతెలంగాణ-అమీన్‌పూర్

ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గౌరీ వత్సల అన్నారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని కృష్ణారెడ్డిపేట గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 164 అసైన్డ్ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న పలు నిర్మాణాలను తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది సంయుక్తంగా శుక్రవారం కూల్చి వేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా రికార్డుల్లో లేని ఇంటి నెంబర్లు సృష్టించుకుని ఇష్టారాజ్యంగా సర్వే నెంబర్ అసైన్డ్ 164 లో నిర్మాణాలు చేపడుతున్నారు. సమాచారం అందుకున్న తహసిల్దార్ వెంటనే అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను పాక్షికంగా కూల్చివేశారు. ఎవరైనా అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కూల్చివేతల కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామచందర్, గ్రామపంచాయతీ సెక్రెటరీ బలరాం ఆధ్వర్యంలో పలువురు రెవెన్యూ సిబ్బంది, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించిన ప్రముఖులు



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని మాయా రాష్ట్రాల ప్రముఖులు సందర్శించారు. దత్తగిరి మహారాజ్ 101 వ జయంతి సందర్భంగా బీదర్ ఎంపీ భగవత్ ఖుబా, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, ఒడిశా సమృద్ధి పార్టీ అధ్యక్షులు జేసీ మహంతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా వారికి అవధూత గిరి మహారాజ్ పూలమాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలతో పాటు జ్ఞాపకం అందజేశారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం న్యాల్కల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, మెటల్ కుంట తిరుపతిరెడ్డి, ముంగి శ్రీనివాస్ రెడ్డి, న్యా ల్కల్ సొసైటీ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, గిరీష్ మహారాజ్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ప్రశాంతంగా గణేష్ శోభాయాత్ర

- బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎం.రమణ కుమార్



నవతెలంగాణ-సంగారెడ్డి

గణేష్ శోభాయాత్ర జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ ఎం.రమణ కుమార్ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలో గణేష్ నిమర్జన ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ వివిధ సబ్ డివిజన్లలోని గణేష్ నిమర్జన ప్రాంతాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు.

మృతుని కుటుంబానికి నష్ట పరిహారం



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

ఈ నెల 16 వ తేదిన గండిగూడెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బొల్లారం పట్టణానికి చెందిన ప్రవీణ్ మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన లారీ యజమానితో మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి చర్చించి రూ.5 లక్షలు పరిహారంగా ఇవ్వడానికి ఒప్పించారు. చెక్కును శుక్రవారం మృతుని తల్లి తండ్రులైన పార్వతి హేమసుందర రావులకు అందించారు. కార్యక్రమంలో మాజీ యంపిటీసి యాదయ్య గౌడ్,లక్ష్మి నారాయణ, లారి ఓనర్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్: గ్రామాల్లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జెడ్పీ సీఈవో ఎల్లయ్య అన్నారు. శుక్రవా రం మిర్జాపూర్ (బి) గ్రామంలో స్వచ్ఛ తసేవా పక్షోత్సవాలు నిర్వహించారు. మురుగు, పాఠశాలలో పిచ్చి మొక్కలు తొలగించారు. డీఎల్పీఓ రాఘవరావు, ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, సర్పంచ్ నిర్మల జగన్నాథ్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ , పారిశుద్ధ కార్మికులు ఉన్నారు.

మోకాలుపై నిల్చుని స్వీపర్స్, మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



నవతెలంగాణ-సంగారెడ్డి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్వీపర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం వద్దగల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్, మధ్యాహ్నం భోజన కార్మికుల నిరవధిక సమ్మె 6 వ రోజుకు చేరుకున్నా కెసిఆర్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోవడం దురదృష్టకరమన్నారు, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బి. లక్ష్మి, రామేశ్వరి, గాలమ్మ, యాదమ్మ, సునీత, జ్యోతి, నరసింహులు, రాములు, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రామచంద్రాపురం డివిజన్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఒకే రోజు రూ.26 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో 26 కోట్ల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వివిధ భవనాలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పూర్తయిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు విస్తరిస్తున్నాయని, ఇందుకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఒకేరోజు 26 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం కేవలం కేసీఆర్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందనీ అన్నారు. స్థానిక కార్పోరేటర్ పుష్ప నాగేష్, మాజీ కార్పొ రేటర్ అంజయ్య సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రమోద్ గౌడ్, ఐలేష్, గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు, కాలనీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గణనీయమైన వృద్ధిలో బీ2బీ మార్కెట్

- ఆఫ్ బిజినెస్ ప్రాంతీయ అధిపతి మోహిత్ చౌధురి





నవతెలంగాణ - పటాన్‌చెరు

బిజినెస్-టు-బిజినెస్ (బీ2బీ) ఇ-కామర్స్ మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోందని ఆఫ్ బిజినెస్ ప్రాంతీయ అధిపతి మోహిత్ చౌధురి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ (జీఎస్‌బీహెచ్) విద్యార్థులతో శుక్రవారం ఆయన ముఖాముఖి నిర్వహించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు తమ అవసరాల సేకరణ కోసం బీ2బీ మార్కెట్ ప్లేస్ లోకి ప్రవేశిస్తున్న ధోరణిని ఆయన వివరించారు. భారత ఆన్ లైన్ బీ2బీ మార్కెట్స్ 2030 నాటికి 200 బిలియన్ల డాలర్ల విలువైన మార్కెట్ అవకాశాన్ని చేరుకునే సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. బీ2బీ పరిశ్రమలోని ఆశాజనక కెరీర్ అవకాశాల గురించి విలువైన అంతర్గత అంశాలను ఆయన వెల్లడించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై దృష్టి సారించే ప్రముఖ భారతీయ స్టార్టప్ ఆఫ్ బిజినెస్ అని, ముడిపదార్థాల సేకరణను సులభతరం చేయడానికి, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడానికి ఉద్దేశిందన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు విలువను పెంచడానికి నిధులను కేటాయించినట్లు చెప్పారు. గీతం మేనేజ్మెంట్ విద్యనభ్యసిస్తున్న ఔత్సాహిక మేనేజర్లు లింక్ డిన్ లో తమ బయోడేటాను పొందుపరచాలని మోహిత్ సూచించారు. బీ2బీ పరిశ్రమలో ఒక ప్రొఫెషనల్ నెట్ వర్క్ ను సృష్టించడానికి ఇది ఉపకరిస్తుందని, అందులో పనిచేయాలనే ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటాను %ఖుతీశ్రీఎఖుతీవవతీంఏశీటఎబంఱఅవం.ఱఅ% మెయిల్ కు పంపించాలని చెప్పారు. విద్యార్థులను ప్రశ్నించి, వారినుంచి జవాబులు రాబడుతు ఆద్యంతం ఉత్సాహభరితంగా ముఖాముఖి నిర్వహించారు.

మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జహీరాబాద్

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కోసం బీబీ పాటిల్ ఫౌండేషన్ అధ్వర్యంలో జహీరాబాద్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తునట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైల్వే బోర్డు మెంబర్ షేక్ పారిద్ తెలిపారు. శుక్రవారం ఎంపీ బీబీ పాటిల్ కార్యాలయంలో బీబీ పాటిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల అక్టోబర్ 7న జహీరాబాద్‌లోని షెట్కార్ ఫంక్షన్ హాలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ గారి చేతులమీదగా మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ జహీరాబాద్‌లో నిరోద్యోగ యువత కోసం మంచి కార్యాన్ని తలపెట్టినందుకు షేక్ ఫరీద్‌ను ఎంపీ బీబీ పాటిల్ అభినందించారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ని 10వ తరగతి నుండి పీజీ వరకు అర్హత పొందిన నిరుద్యోగుల యూవత యూవకులకు ఇది ఒక చక్కటి అవకాశం అని , ఇట్టి జాబ్ మేళాలో నిరుద్యోగులు పాల్గొని ఈ యొక్క అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో 50 కి పైగా కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, గంగాధర్ పాటిల్, మన్నన్ ఖాన్ పాల్గొన్నారు

సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని డీపీవో సురేష్‌మోహన్ అన్నారు. శుక్రవారం న్యాల్‌కల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, పీఆర్ఏఈ, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీ రైతు వేదికల బిల్లుల చెల్లింపులు అలసత్వం వద్దని సూచించారు. వాటర్ ట్యాంకు బిల్లులు త్వరగా చెల్లించే విధంగా సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. రాఘవాపూర్‌లో డంపింగ్ యార్డ్ సమస్య లేకుండా చూడాలన్నారు. సీసీరోడ్డు మంజూరుకు ప్రపోజల్ సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఆదివారం గంట పాటు శ్రమదానం చేయాలని తెలిపారు. డీపీవో సురేష్ మోహన్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య ఎంపీడీవో వెంకట్‌రెడ్డిలను పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. పంచాయతీ సెక్రెటరీలు నాగభూషణం, సంతోష్ కుమార్, సునీల్ సింగ్, చరణ్ రాజ్, గాయత్రి, జ్యోతిర్మయి, డీఎల్పీఓ రాఘవరావు, అధికారులు సాబేర్ హుస్సేన్, క్రిష్ణ, సర్పంచులు శివ శంకరయ్య స్వామి, కుతుబొద్దీన్, సరోజినీ భూమారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న కంగ్టి మండలం

- ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



నవతెలంగాణ-కంగ్టి: తెలంగాణ ఏర్పడిన తరువాతనే కంగ్టి మండలం అభివృద్ధిలో దూసుకు పోతుందని ఎమ్మెల్యే భూపాలరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు లబ్దిదారులకు అందించారు. మండలంలోని ప్రతి తండాకు రోడ్డు, విద్యుత్, నీటి వసతులు కల్పించిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. కార్యకర్తలు, నాయకులు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సాదుతండా, ముకుందనాయక్ తండా, తుకరం తండాలకు రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లలిత ఆంజనేయులు, ఎంపీపీ సంగీత వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు ఎస్గి గంగారాం పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండలం హంగీర్గా- కె గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షలతో సీసీరోడ్డు, రూ.5 లక్షలతో ఫర్మేషన్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి
బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక



నవతెలంగాణ-మెదక్

సంక్షేమాభివృద్దే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హవేలీఘనపూర్ మండలం గాజిరెడ్డిపల్లికి చెందిన పెద్ద సత్తయ్య, ప్రవీణ్, సాయిబాబా, రమేష్, కిష్టయ్య అంజయ్య, రాజు, అంబాద్రి, సిద్దిరాములు, కిషోర్, జనార్ధన్, మహేష్, సాయిలు, మైపాల్, వెంకట్, రాములు, యాదగిరి, తులసి రామ్, రవి లాల్‌తో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సాప సాయిలు తదితరులు ఉన్నారు.

అంగన్వాడీల బిక్షాటన



నవతెలంగాణ-నర్సాపూర్

సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి టీచర్లు, ఆయాలు చేపడుతున్న సమ్మె శుక్రవారం నాటికి 19వ రోజుకు చేరింది. 19 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పట్టణంలోని పలు దుకాణాలు తిరుగుతూ బిక్షాటన చేసి ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెప్మా ఉద్యోగులకు వేతనాలు పెంచిన సందర్భంగా శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ మున్సిపల్ మెప్మా ఉద్యోగస్తులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మెప్మా ఉద్యోగస్తులకు రూ.4 వేల వేతనం ఉండగా, వారి శ్రమను గుర్తించిన సీఎం కేసీఆర్ రూ.6 వేలకు పెంచినట్లు తెలిపారు. ఇకపై మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం స్వచ్చతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, కమిషనర్ వెంకట గోపాల్‌లు సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసీఎస్ అర్ధవార్షిక మహాజనసభ



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్ధ వార్షిక మహాజన సభ శుక్రవారం మండల కేంద్రంలో తిరుమల అనంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ అర్ధ వార్షిక నివేదిక 2023-24 సంవత్సరానికి సంబంధించిన పరిపాలన నివేదికలను పాలకవర్గ అనుమతితో సంఘ మహాజన సభాముఖంగా ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సిద్దయ్య చదివి వినిపించారు. డీసీసీబీ వెల్దుర్తి బ్యాంకు ద్వారా సంఘ సభ్యులకు ఇచ్చిన అప్పుల వివరాలను చదివి వినిపించారు. ఎరువులు విత్తనాల అమ్మకాలపై వివరించారు. 2023-24 యాసంగి సీజన్లో 5286 మంది రైతుల వద్ద రూ.1,87,000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు పిఏసిఎస్ ఆధ్వర్యంలో డీసీసీబీ ద్వారా పంట రుణాలను ఎల్‌టి లోన్లను అందజేయడం జరిగిందన్నారు. రైతులకు ట్రాక్టర్, కార్, మోటార్ సైకిల్ లోన్ వంటి సౌకర్యాలను కల్పించామన్నారు. జిల్లాలోని వెల్దుర్తి సహకార సంఘం అగ్రస్థానంలో నిలిచిందన్నారు. సంఘ సభ్యుల ఆమోదం ద్వారానే పనులను కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఉపాధ్యక్షులు కరణ మురళి కృష్ణ గౌడ్ పోతిరెడ్డి నరసింహారెడ్డి శ్రీనివాస్ మానెమ్మ అశోక్ రెడ్డి వెంకట్ రెడ్డి హనుమంతరావు సిబ్బంది ఉన్నారు.

గణనాథుల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

తూప్రాన్ మనోరబాద్ మండలాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాల వద్ద శుక్రవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలో రుద్రసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రుద్రసేన యూత్ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ముస్లిం నాయకులు సత్తార్‌తోపాటు మరికొంతమంది ముస్లింలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేసి మతసామరస్యానికి ప్రత్యేకగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు యూత్ అభినందనలు తెలిపారు. తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో శ్రీ వినాయక ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, బీఆర్ఎస్ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ చారి, మాజీ వార్డు సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహాదేవి నవీన్, ఎంపీటీసీ పంజాల వెంకటమ్మ, ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఫాక్స్ డైరెక్టర్ గోపి, సంఘం అధ్యక్షులు జింక శేఖర్, ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, కోశాధికారి చెన్నయ్య, కాస సత్యం, జిన్న వెంకటి, సభ్యులు పెంటారెడ్డి, కొండల్ రెడ్డి, మన్నె శ్రీనివాస్, పాప సాయిలు, మన్నె రమేష్, కొంతం శివులు, జిన్న నరసింహులు, చింతల నరసింహులు, శకుంతల, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధంగా సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

యెనగండ్ల సహకార సంస్థ చైర్మెన్ నర్సింహారెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

ప్రణాళిక బద్ధంగా సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని యెనగండ్ల రైతు ఉత్పత్తి దారుల సహకార సంస్థ చైర్మెన్ నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని యెనగండ్ల గ్రామంలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ద్వితీయ మహాసభ చైర్మెన్ నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ధాన్యంతో పాటు ఎరువులు, పురుగుల మందుల విక్రయాల్లో సుమారు రూ.60 లక్షల వ్యాపారం జరిగిందని ఇందులో సంఘానికి రూ.60 వేల లాభం చేకూరిందన్నారు. అలాగే రానున్న ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామని తెలిపారు. అలాగే రైతు ఉత్పత్తి దారుల సంఘం ద్వారా పండించే పంటలను ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా మార్కెటింగ్ చేయనున్నట్లు ఫౌండేషన్ మెదక్, సిద్దిపేట రీజనల్ కోఆర్డినేటర్ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారి అంబిక, సహకార సంఘం ప్రధాన కార్యదర్శి మురళి, కోశాధికారి కిష్టయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, రైతులు మల్లారెడ్డి, సిద్ది రాంరెడ్డి, లింగం పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం



నవతెలంగాణ-నిజాంపేట

గత పది రోజుల నుంచి యువకులు గణేష్ మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలు చేసుకున్నారు. గణేష్ మండపాలను అంగరంగ వైభవంగా సుందరీకరణగా తీర్చిదిద్దారు. ప్రతిరోజు ఉదయం, రాత్రి వేళల్లో పూజలు చేస్తూ , అన్నదాన కార్యక్రమాలను కూడా చేపట్టారు. ప్రతి కుల సంఘం వారు వారి వారి ఆధ్వర్యంలో గణపతి మండపాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో ఘనంగా గణేష్ నిమజ్జనం చేశారు. అంగరంగ వైభవంగా డాన్సులు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరి మల్కా చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాలలో మావురం రాజు, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, యువకులు బండారి ప్రశాంత్, నాగులు, బండారి రాజు, విజయ్ చరణ్ కళ్యాణ్ రామ్, శ్రీకాంత్, జెసి, దీపు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి

- **సీఐటీయూ మెదక్ జిల్లా కోశాధికారి నర్సమ్మ**

నవతెలంగాణ-మెదక్

గత 18 సంవత్సరాలుగా కనీస వేతనం లేకుండా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫిక్స్ జీతం నిర్ణయించి, అమలు చేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా కోశాధికారి నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం 5వ రోజు సమ్మెలో భాగంగా మెదక్ తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లు పారితోషికాలు కాకుండా ఫిక్స్ జీతం నిర్ణయించి అమలు చేయాలన్నారు. అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ జీతం ఇవ్వకుండా పారితోషికాలు కేవలం రూ. 9,750లు మాత్రమే కొద్దిమందికే పనిని బట్టి ఇస్తూ, ఆశాలతో చాకిరి చేయించుకుంటున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. కావున ఆశాలకు పారితోషికాలను రూ.18,000 లకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని కోరారు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ ఆశలకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లను ఏర్పాటు చేయాలని, పని భారం తగ్గించి, జాబ్ చార్ట్‌ను విడుదల చేయాలన్నారు. ప్రసూతి సెలవులపైన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఆశాల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని, లేనియెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, నాయకులు స్వప్న, రాణి, పద్మ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- **జిల్లా విద్యాధికారి రాధాకిషన్**

నవతెలంగాణ-మెదక్

చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఖోఖో బాలుర విభాగం క్రీడల ముగింపు సమావేశం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ గంగాల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులకు కొదవలేదని, క్రమశిక్షణతో వ్యాయామ ఉపాధ్యాయులు ఇచ్చే శిక్షణను ఉపయోగించుకొని మంచి నైపుణ్యాన్ని సాధించాలన్నారు. వ్యక్తి వికాసానికి క్రీడలు, చదువు రెండు కళ్ళలాంటివన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవంతంగా క్రీడలను నిర్వహిస్తున్నందుకు అభినందించారు. అనంతరం ఎఎంఓ సుదర్శనమూర్తి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థి దశలో ఎంతో ఆనందాన్నిస్తాయని, కష్టపడి ఆడుతున్న క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా చూడాలన్నారు. అండర్ 14 విభాగంలో ప్రథమ బహుమతి కౌడిపల్లి మండలం, రెండవ బహుమతి తూప్రాన్ మండలం, అండర్ 17 విభాగంలో ప్రథమ బహుమతి తూప్రాన్ మండలం, రెండవ బహుమతి పాపన్నపేట మండలం విజేతలుగా నిలిచిన బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాసరావు, టిజిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, వినోద్ వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, చంద్రమోహన్, అశోక్, ప్రతాప్ సింగ్, ఆంజనేయులు, రమేష్ కుమార్, మధుసూదన్, దేవేందర్ రెడ్డి, కిరణ్, నాగచందర్, మహిపాల్ రాజేందర్, రవి, మనోహర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుల పట్ల గౌరవంగా మెలగాలి

- **తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్**

నవ తెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ప్రతి ఒక్కరూ వృద్ధుల పట్ల గౌరవ మర్యాదలను పాటిస్తూ వారికి మంచి సేవలు అందించాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులతో కలిసి తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పడాలపల్లీ గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా. తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ వృద్ధుల పట్ల మండలంలో నిర్వహిస్తున్న హెల్ప్ ఏజ్ సేవలను అభినందించారు. అందరూ కూడా వృద్ధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ మెలగాలని సూచించారు. అనంతరం పట్టణ ప్రాంతాల్లో ఉండే దవాఖానాలకు వెళ్లలేని వృద్ధుల కోసం హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా తూప్రాన్ పరిధిలోని మారుమూల గ్రామాలలో ఉచిత వైద్య సేవలను మందులను అందజేస్తున్నట్టు ఆ సంస్థ సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మహేష్ తెలిపారు. గత మూడేళ్ళుగా హెల్ప్ ఎజ్ ఇండియా సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో వైద్య సేవలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. హెల్ప్ ఎజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వారూ ప్రతివారం తూప్రాన్ మండలంలోని గ్రామాలను సందర్శిస్తూ వృద్ధులకు బీపీ, షుగర్ చెక్ చేసి దానికి సరిపడా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. హెల్ప్ ఏజ్ సంస్థ వారు చేస్తున్న సేవలను గుర్తించి ఎల్‌టిఐ మైండ్ ట్రీ కంపనీ వాళ్ళు ఆర్థిక సహాయం చేయడం గర్వకారణమన్నారు. ఈ కంపెనీ స్ఫూర్తితో మరికొన్ని కంపెనీలు ముందుకు రావాలని హెల్ప్ ఏజ్ ఇండియా సోషల్ ప్రొటెక్టర్ ఆఫీసర్ మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పడాలపల్లీ నాయకులు బొంది వెంకట్ గౌడ్ డాక్టర్ పాల్, ఫార్మసీస్ట్ రమేష్, డ్రైవర్ శ్రీనివాస్, పడలపల్లీ ఆశా వర్కర్ సునీత పాల్గొన్నారు.



సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

- **మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి**
- **లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం**

నవతెలంగాణ-నర్సాపూర్

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి హాజరై ఉపాధ్యాయులను సన్మానించి, మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదేనన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఆమె గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, చిప్పల్ తూర్తి ఎంపీటీసీ సంధ్యారాణి, ఎంఈఓ బుచ్చా నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భోగ చంద్రశేఖర్, సత్యం గౌడ్, సూరారం నరసింహులు, రాజిరెడ్డి, శ్రీరాములు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉన్నారు.



ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ వరం



జెడ్పీ చైర్ పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్
నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేదకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని జెడ్పీ చైర్ పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం 12 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు మండల కేంద్రంలోని జెడ్పీ క్యాంప్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో సీఎంఆర్ పొందాలంటే ఎన్నో కార్యాలయాలు తిరిగి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ దరఖాస్తు చేసుకున్న వెంటనే మంజూరు చేస్తూ ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఎవరైనా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఇబ్బందులు పడేవారు తమకు దరఖాస్తు చేసుకోవాలని వారికి మంజూరు చేయించి ఆదుకుంటున్నట్టు చైర్‌పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంజా బిక్షపతి, మహేందర్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బండారు బిక్షపతి, బండి నరేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, మన్నె నాగరాజు లతోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

టెట్‌ను మినహాయిస్తూ ప్రమోషన్లు ఇవ్వాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డి
నవతెలంగాణ-మెదక్

టీచర్లకు టెట్ మినహాయిస్తూ ప్రమోషన్లు ఇవ్వాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం మెదక్ టీపీటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ ప్రైవేట్ ఉపాధ్యాయ నియామకాలకు, పదోన్నతులకు ఒకటి నుంచి ఎనిమిదవ తరగతి బోధించే వారికి టెట్ పరీక్షను తప్పనిసరి చేయడం సరికాదన్నారు. విద్యా హక్కు చట్టం 2010 అనుసరించి ఎన్సిటిఈ ద్వారా నిర్దేశించబడిందని రాష్ట్ర ప్రభుత్వం 2010 నుంచి ఉపాధ్యాయ నియామకాలకు టెట్ అర్హతను తప్పనిసరి చేసిందన్నారు. కానీ అంతకు ముందే నియామకమై సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు మాత్రము మినహాయింపునిస్తూ వచ్చిందని తెలిపారు. 2010 నుంచి 2021 వరకు ఎన్సిటీఈ నిబంధనల ప్రకారం టెట్ సాధించే అవకాశం ఉన్నపటికీ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎన్నడూ పదోన్నతులకు టెట్ పరీక్షను తప్పనిసరి చేయలేదని గుర్తుచేశారు. టెట్ అర్హత లేకుండానే 2012, 2015లలో పదోన్నతులు కల్పించారన్నారు. 2010కి ముందు నియామకమైన ఏ ఉపాధ్యాయుడు టెట్ పరీక్షను రాయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం 2010 కంటే పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపునిస్తూ పదోన్నతులు యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు తప్పనిసరి అయితే ఎన్సీటిఈ నుంచి ఐదేండ్ల గడువును కోరాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు యాదగిరి, గోపాల్, నజీర్ ఉన్నారు.



విద్యుత్తు తీగలు తెగిపడి పాడి పశువుల మృతి



నవతెలంగాణ వెల్దుర్తి : విద్యుత్ తీగలు తెగిపడి ఆరు పాడి పశువులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో రామయ్య పల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. శుక్రవారం బాధితులు చల్ల నర్సింలు, నాగులు , తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి రోజువారి లాగే పశువులను కట్టివేసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమిస్తున్న సమయంలో పశువుల కొట్టంపై ఉన్న 11. కె.వి. విద్యుత్తు తీగలు రాత్రి 11 గంటల సమయంలో అకస్మాత్తుగా తెగి పశువులపై పడటంతో వరుస క్రమంలో ఉన్న ఐదు పాడి పశువులు నాగులకు చెందిన ఒక జెర్సీ ఆవు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు లైన్మెన్ నాగయ్య తదితరులు సందర్శించి పరిశీలించారు. విద్యుత్ శాఖ అధికారులు పాడి పశువుల యజమానులకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి సర్పంచి నూనె నారాయణ మరి కొంతమంది డిమాండ్ చేశారు.

పారిశుద్ధ్యంలో గ్రామాన్ని ఆదర్శంగా చేయాలి

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

పారిశుద్ధ్యంలో గ్రామాన్ని ఆదర్శంగా తయారు చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాషా బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామంలో సర్పంచ్ ప్రభావతి ముదిరాజ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధులలోని హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ వీధులలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. పర్యావరణానికి విఘాతం కలిగించే ప్లాస్టిక్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. అలాగే హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలను దత్తత తీసుకొని, సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కార్యదర్శి నవీన్‌తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన

వ్యవసాయ అధికారి రాజశేఖర్ గౌడ్



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు వ్యవసాయ అధికారి రాజశేఖర్ గౌడ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభదాయకమైన పంట అని అన్నారు ఎకరానికి 57 మొక్కలు చొప్పున 90 శాతం సబ్సిడీపైన రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. మొదటి నాలుగు సంవత్సరాల వరకు నిర్వాణ ఖర్చు నిమిత్తం ఎకరానికి రూ.4200లు సంవత్సరానికి ఇవ్వడం జరుగుతుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ రాయితీపై అందుబాటులో ఉందన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటను వేసుకోవచ్చన్నారు. దీనివలన రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. పంట వేసిన ప్రతి రైతుతో ఎంఓయు చేయించుకొని పంట దిగుబడిని దళారులు లేకుండా నేరుగా రైతు ద్వారానే తీసుకుంటామని రైతులతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లివింగ్ హుడ్ కంపెనీ ప్రతినిధి కృష్ణ రామంతపూర్ ఉపసర్పంచి రామస్వామి ఏఈఓ రజిత పంచాయతీ సెక్రెటరీ బాలకృష్ణ ఈసీ అంజిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

రైతులను అయోమయానికి గురిచేస్తున్న ప్రభుత్వం

బీజేపీ శక్తికేంద్రం ఇంచార్జి సిద్ది రాంరెడ్డి



నవతెలంగాణ- కొల్చారం

రుణమాఫీలో రైతులను రాష్ట్ర ప్రభుత్వం అయోమయానికి గురిచేస్తుందని యెనగండ్ల గ్రామ బీజేపీ శక్తికేంద్రం ఇంచార్జి ఆర్.సిద్ది రాంరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన దుంపలకుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014 నుంచి ఇప్పటి వరకు రైతు రుణమాఫీ పై ఎలాంటి ప్రణాళికలు లేకుండా రైతులను అయోమయానికి గురిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి లింగం, బూత్ అధ్యక్షుడు జనార్ధన్ గౌడ్, నాయకులు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

గణేష్ మండపంలో జెడ్పీటీసీ ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పెద్ద గొట్టిముక్కుల గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శుక్రవారం జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తాను గణేష్ మండప నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండప నిర్వాహకులు ప్రణీత్ రెడ్డి, సామల వెంకటేష్, మనోహర్, అజయ్ కుమార్, నర్సింలు, బాలకృష్ణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాప్‌ను కూల్చి వేసిన వారిపై కేసు నమోదు



నవతెలంగాణ- పటాన్‌చెరు : ప్రభుత్వ స్థలంలో నిర్మించిన బస్టాప్‌ను కూల్చివేసిన వారిపై కేసు నమోదు చేసిన ఘటన మండలంలోని బిడిఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఘనపూర్ గ్రామంలో 2014లో విశాఖ స్టీల్ పరిశ్రమ యజమాన్యం రహదారిపై ప్రభుత్వ స్థలంలో బస్ స్టాప్ ను నిర్మించారు. కాగా గ్రామానికి చెందిన చంద్రశేఖర్, వెంకటేష్, రవీందర్‌లు శుక్రవారం జెసిబితో కూల్చివేశారు. కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ పంచాయతీ కార్యదర్శి నవోద్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీడీఎల్ హెడ్ కానిస్టేబుల్ పాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ ఏజెంటుగా ప్రవర్తిస్తున్న గవర్నర్



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బీజేపీ ఏజెంట్‌లాగా వ్యవహరిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ ర్యాకం శ్రీరాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నర్ కోట ఎమ్మెల్సీలుగా కుర్ర సత్యనారాయణ, దాసోజు శ్రవణ్‌ను సీఎం కేసీఆర్ ఎంపిక చేసి పంపిస్తే తిరస్కరించడం బదుగు బలహీన వర్గాలను అవమానించడమేనన్నారు. బీజేపీ బడుగు బలహీన వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. వెంటనే వారిని గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ఆమోదించాలన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందన

- ఎంపీడీవో కార్యాలయంలో మొదలైన పారిశుద్ధ్య పనులు

నవతెలంగాణ-మద్దూరు



మండల పరిషత్ కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు గడ్డి మొలకెత్తడంతో గత మూడు రోజుల క్రితం. నామమాత్రంగా పారిశుద్ధ్య చర్యలు అనే శీర్షికను 'నవతెలంగాణ పత్రిక'లో ప్రచురించడంతో స్పందించిన ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, కార్యాలయం చుట్టూ మొలచిన పిచ్చి మొక్కలను గడ్డిని తొలగించేందుకు పారిశుద్ధ్య పనులు శుక్రవారం చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయం పరిసరాల చుట్టూ పారిశుద్ధ్యపై 'నవతెలంగాణ పత్రిక'లో వరస కథనాలు రావడంతో అధికారులు స్పందించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు, సమస్యలను నిరంతరం వెలుగులోకి అచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న 'నవ తెలంగాణ' యాజమాన్యానికి కార్యాలయ పనులపై వచ్చే ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

పట్టణ పరిశుభ్రతకు అందరూ సహకరించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణ పరిశుభ్రతకు అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అధికారులను, ప్రజా ప్రతినిధులను, పట్టణ ప్రజలను కోరారు. చైర్ పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఏజెండాలో మొత్తం 30 అంశాలను పొందుపరచగా, కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమం విజయవంతమైందని, మంత్రి సూచన, సలహాలతో పట్టణం అభివృద్ధి జరుగుతుందన్నారు. పలు జాతీయ, రాష్ట్ర అవార్డులను సిద్దిపేట మున్సిపాలిటీ సొంతం చేసుకుందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ సంపత్ కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18 వేల పారితోషికం ఇవ్వాలి

- వర్షంలో సైతం ఆశ వర్కర్ల సమ్మె

నవతెలంగాణ-మిరుదొడ్డి

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు ఇస్తున్న పారితోషికం రూ.18 వేలు అందించాలని కార్యదర్శి అంజయ్య ఆశా వర్కర్ల అధ్యక్షురాలు బాలమణిలు కోరారు. శుక్రవారం నాటికి ఆశ వర్కర్ల సమ్మె 5వ రోజుకు చేరుకుంది. మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తమ సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పిఎఫ్ ఈఎస్ఐ వర్తింపజేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ప్రమాద బీమాతోపాటు హెల్త్ కార్డును అందించాలని డిమాండ్ చేశారు ప్రమోషన్ కల్పించాలన్నారు. ప్రభుత్వం ఆశలతో అదనంగా పనులు చేయిస్తూ వారిపై భారం వేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్‌లను పరిష్కరించడంతో పాటు పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, కవిత, మాలతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక



తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఆశాలు చేస్తున్న సమ్మెకు శుక్రవారం అంగన్వాడి ఉద్యోగులు మద్దతు తెలిపారు. అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి జి.పద్మ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లాధ్యక్షురాలు మంజుల మాట్లాడారు. గత 5 రోజులుగా ఆశాలు, గత 19 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మె పట్ల ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పనులను అంగన్వాడీ ఉద్యోగులు, ఆశాలచే చేయిస్తారని అలాంటిది తమ ఇరువురి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా లు,అంగన్వాడీ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్,అంగన్వాడి ఉద్యోగులు,ఆశాలు పాల్గొన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

- డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థినీలకు సర్టిఫికెట్స్ ఇవ్వాలి
- ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ డిమాండ్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆడిటింగ్ పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ అన్నారు. గత పది రోజుల నుంచి ఆడిటింగ్, ఇతర కారణాలతో సర్టిఫికెట్స్ ఇవ్వకుండా తన చుట్టు తిప్పించుకుంటుందన్నారు. విద్యార్థుల తల్లదండ్రులు అడిగితే వారిపై దురుసుగా ప్రవర్తించారన్నారు, ప్రభుత్వ కళాశాల అయిన కూడా గతంలో స్కాలర్షిప్ ఫార్వర్డ్ చేయాలన్న డబ్బులు తీసుకునేది, విద్యార్థులు సర్టిఫికెట్స్‌పై సంతకం పెట్టాలన్నా రెండు, మూడు రోజుల వరకు పెట్టకుండా విద్యార్థినీలకు నిరాశ కలిగించే పనులు చేసే వారన్నారు. ఇలా చేయడం వల్ల విద్యార్థినీలు పై చదువులకోసం సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఉంటే వారికి నష్టం జరుగుతుందన్నారు. విద్యార్థి సంఘాలు వస్తే ఎక్కడ తాను చేసే తప్పులు, సమస్యలు వెలుగులోకి వస్తాయోనని భయపడి విద్యార్థి సంఘాలను లోపలకు రానివ్వడం లేదన్నారు. విద్యార్థులకు నష్టం జరుగుతుందంటే ఎస్ఎఫ్ఐ ఉరుకోదన్నారు. వెంటనే విద్యార్థుల పై చదువుల నిమిత్తం సర్టిఫికెట్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల కళాశాల ముందు ధర్నా కార్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

ఎంఎస్ స్వామినాథన్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్ ఎస్ స్వామి నాథన్ మృతి పట్ల శుక్రవారం హుస్నాబాద్‌లో రైతులు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో 1943 సంవత్సరం బెంగాల్ రాష్ట్రంలో ఆహారం దొరకక ఆకలితో లక్షల మంది చనిపోయారన్నారు. వ్యవసాయ విద్యాలయంలో డిగ్రీ, పీజీ చేసి, కెమ్ బ్రిడ్జి యూనివర్సిటీలో పిహెచ్ డి చేశారన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే, తక్కువ కాలంలో పండే, నీటి ఎద్దడిని తట్టుకునే విత్తనాలను కనుగొని దేశ రైతులకు అందించారన్నారు. గోధుమ బంగాళదుంప వరి విత్తనాలలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. రైతులకు వివిధ పంటలకు మద్దతు ధర విషయంలో కేంద్ర ప్రభుత్వంకు అనేక ప్రతిపాదనలు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రాల సంజీవరెడ్డి, నమిలికొండ ఐలయ్య, గొర్ల లింగయ్య, బి లక్ష్మీనారాయణ, కల్లూరు భూమయ్య, గడిపే లక్ష్మీనారాయణ, మల్లెత్తుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డు వేలం

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాగా గురువారం రాత్రి వినాయకుడి లడ్డు వేలం పాట నిర్వహించగా మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు వేలం పాటలో పాల్గొన్నారు. అందులో జిల్లా శివకుమార్ వినాయకుని లడ్డు రూ.40 వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని లడ్డు దక్కడం సంతోషంగా ఉందన్నారు. దేవుని అనుగ్రహంతో లడ్డు దక్కిందన్నారు. ప్రత్యేక పూజలు చేసిన లడ్డు నాకు లభించడం గొప్ప పుణ్యంగా బావిస్తున్నామన్నారు. వినాయకుని గుడి వద్ద లడ్డును ఉపసర్పంచ్ బింగి మల్లేశం రూ.20 వేలకు దక్కించుకున్నారు.

ముదిరాజుల సింహగర్జన విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మర్కుక్



వివిధ రాజకీయ పార్టీలు ముదిరాజులకు రాజకీయ పార్టీలు చట్టసభల్లో అవకాశం కల్పించాలని చేబర్తి ఉపసర్పంచ్ గుర్రాల స్వామి ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం 'నవతెలంగాణ'తో ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 4న గజ్వేల్‌లో ముదిరాజుల సింహ గర్జన కార్యక్రమాన్ని ముదిరాజులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ర్యాలీ అనంతరం గజ్వేల్ లోని టివైఆర్ గార్డెన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీకి ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ విధిగా హజరు కావాలన్నారు.

హెూటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



పట్టణంలోని హెూటల్ యజమానులు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని హెూటలలో పరిశీల పరిశుభ్రతపై హెూటల్ యజమానులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాలని సూచించారు. మిగిలిపోయిన ఆహార పదార్థాలు ఉంటే మున్సిపల్ వాహనానికి అందించాలని, పార్సిల్ ఇచ్చేటప్పుడు ప్లాస్టిక్ కవర్లను వాడకూడదన్నారు. ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్లను వాడాలని, తడి చెత్తతో ఎరువు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ వైస్ చైర్మన్ అనితరెడ్డి, కౌన్సిలర్ స్వర్ణలత, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, సారయ్య, ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్ద చెరువులో చేపలను వదిలిన నాయకులు

నవతెలంగాణ-జగదేవపూర్



మండల పరిధిలోని మునిగడప గ్రామంలో గల పెద్ద చెరువులో రాష్ట్ర ప్రభుత్వం తరువున అందిస్తున్న చేప పిల్లలను స్థానిక సర్పంచ్ బాల్ లక్ష్మీ ఐలయ్య, మాందాపూర్ సర్పంచ్ భిక్షపతి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్‌లు శుక్రవారం చెరువులో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్య కారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. జగదేవపూర్ మండలం పరిదిలోని మునిగడప గ్రామంలో ఉన్న చెరువులో చేప పిల్లలను వదలడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మత్స్యకారుల కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని రీతిలో నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్య మల్లేశం, బిజీ వెంకటాపూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాందాపూర్ మాజీ సర్పంచ్ నర్సింలు,గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు స్వామి, సంఘము నాయకులు నర్సింలు, రఘుపతి, బాలు, శ్రీను,రవి, పెద్దిరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

నవతెలంగాణ -గజ్వేల్:నక్క చంద్రయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ రెండో వార్డు కౌన్సిల్ సభ్యులు బాలమణి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో క్యాసారం గ్రామంలో నక్క చంద్రయ్య అనారోగ్యంతో చనిపోవడం వల్ల ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, సహకారం అందిస్తామన్నారు. నక్క చంద్రయ్య మరణం బాధాకరమన్నారు. మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లి ఆదుకునే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మధుసూదన్ రెడ్డి, దయానంద రెడ్డి, సాయ గౌడ్, మాజీ సర్పంచ్ దక్షిణామూర్తి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రెవెన్యూ డివిజన్ సాధన కోసం పోరాడుతాం

- రజక సంఘం పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు సంజీవులు, యాదగిరి
- 19వ రోజు దీక్షలో రజకులు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పోరాడుతామని రజక సంఘం చేర్యాల పట్టణ అధ్యక్షులు తుమ్మలపల్లి సంజీవులు, ప్రధాన కార్యదర్శి బస్వరాజు యాదగిరి అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షలు శుక్రవారం 19వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో చేర్యాల పట్టణ రజకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంతానికి జరుగుతున్న అస్తిత్వం, ఆత్మగౌరవ పోరాటానికి రజక సంఘం పూర్తి మద్దతుగా ఉంటుందన్నారు. ప్రాంత అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట ధీరత్వంతో రెవెన్యూ డివిజన్ సాధన కోసం పోరాడుతామని తెలిపారు. దీక్షలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు శనిగారి మల్లయ్య, ఉపాధ్యక్షులు గుడ్ల చంద్రం, తుమ్మలపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్, కోశాధికారి పాపిగారి శ్రీనివాస్, శనిగారి విష్ణువర్ధన్, సలహాదారులు శనిగారి రాములు, తుమ్మలపల్లి సత్తయ్య, శనిగారి యాదయ్య, తుమ్మలపల్లి కనకయ్య, రాచకొండ కృష్ణ, కార్యవర్గ సభ్యులు తుమ్మలపల్లి అంజయ్య, కొమురవెల్లి రవి, శివగారి శ్రీకాంత్, గుడ్ల అంజయ్య, శనిగారి శ్రీనివాస్, పోశయ్య, రవి, గణేష్, పోశయ్య, శ్రీశైలం, సత్యం, బాలయ్య, శ్రీకాంత్, నరేష్, శ్రీనివాస్, రాకేష్, నరసింహులు, భాస్కర్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు



చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై చేర్యాల సడక్ బంద్‌కు జేఏసీ పిలుపునివ్వడంతో మద్దూరు, దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాల్లోని జేఏసీ నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా చేర్యాల సడక్ బందుకు భారీగా తరలి వెళ్లారు, జేఏసీ నాయకులు పోలీసుల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు వేసి మరి పోలీసుల ముందస్తు అరెస్టులకు చిక్కకుండా చేర్యాల సడక్ బందుకు తరలివెళ్లి సడక్ బందును విజయవంతం చేశారు. చేర్యాల సడక్ బంద్‌కు జేఏసీ పిలుపునివ్వడంతో పోలీసులు వారిని ముందస్తు అరెస్టు చేయడంలో విఫలమయ్యారు. చేర్యాల సడక్ బంద్‌కు వెళ్లకుండా బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, జెఏసి నాయకులు గద్దల మహేందర్, సుందరగిరి భాస్కర్ లను మాత్రమే పోలీసులు ముందస్తు చేశారు.

అంగన్వాడీ ఉద్యోగులతో తక్షణమే చర్చలు జరపాలి

నవతెలంగాణ-తొగుట



అంగన్వాడీ ఉద్యోగులతో చర్చలు జరిపి న్యాయ మైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీ ఉద్యోగులు డిమాండ్ చేశారు.శుక్రవారం వారు చేస్తున్న సమ్మె 19వ రోజుకు చేరుకున్నా సందర్భంగా కండ్లు, చెవులు, నోరు మూసుకొని నిరసన తెలుపారు. అనంతరం వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం తమపై పని భారాన్ని పెంచిందని ఆరోపించారు. రోజు రోజుకు పెరుగుతున్న పని భారంతో రోగాల బారిన పడే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాధ వి,జయలక్ష్మి, భూమవ్వ, విజయ, కవిత, మమత, వసంత, ఎల్లవ్వ, మల్లవ్వ, భూమవ్వ, భాగ్య, వాణిశ్రీ, మమత, కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో గత 40 సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి విక్రయించిన భూమిని తిరిగి వారి వారసులైన కరెడ్ల శ్రీధర్ రెడ్డి, ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నాడని అతనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని. గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ బెల్లపు యాదయ్యలు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం కరెడ్ల శ్రీధర్ రెడ్డి తండ్రి, అమ్మమ్మ, తాతలకు సంబంధించిన 27 ఎకరాల భూమిని గ్రామంలోని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వానికి విక్రయించారని వారు తెలిపారు. ఆ సమయంలో ప్రభుత్వం 27 ఎకరాల భూమికి చెక్కుల రూపకంగా డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేశారని. మోటేషన్ చేయకపోవడంతో సదరు భూమి విక్రయించిన వారసుడైన కరెడ్ల శ్రీధర్ రెడ్డి 27 ఎకరాల భూమి తమ పేరుపై ఉందని అక్రమంగా భూమిని ఇండ్ల స్థలాలను దున్ని ఇండ్లను ధ్వంసం చేశాడని వారు ఆరోపించారు, గత ప్రభుత్వాలు టీడీపీ, కాంగ్రెస్, హయాంలో పేద ప్రజల కోసం 27 ఎకరాల భూమిని కొనుగోలు చేసి పేద ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం పట్టాలు ఇచ్చినట్లు వారు తెలిపారు, ఆ భూమిని తిరిగి కరెడ్ల శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమి అని దున్నడం దుర్మార్గమని వారన్నారు. అతనిపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. గ్రామస్తుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని తిరిగి ఇళ్ల స్థలాలను లబ్దిదారులకు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సిద్ధంగా కాటన్ మార్కెట్

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్‌లోని ఔటర్ రింగ్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న పత్తి మార్కెట్ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ డైరెక్టర్లతో కలిసి శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 3వ తేదీన మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా కాటన్ మార్కెట్ ప్రారంభించడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆధునాతన హంగులతో వ్యవసాయ మార్కెట్ , ఇంటిగ్రేటెడ్ మార్కెట్, నిర్మించగా నేడు వాణిజ్య పంటల పరంగా రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని రైతులకు కాటన్ మార్కెట్ నిర్మించి ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో రైతు సోదరులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాటన్ మార్కుక్ నిర్మించడం గజ్వేల్ నియోజకవర్గ రైతుల అదృష్టమన్నారు. అత్యంత నాణ్యతతో కూడిన తెలంగాణ పత్తికి అంతర్జాతీయంగా డిమాండ్ కల్పించేందుకు ఓ బ్రాండ్ ఇమేజ్ సీఎం కేసీఆర్ కల్పించారన్నారు. దేశంలో ఎక్కువ విస్తీర్ణంలో పత్తిని సాగు చేస్తున్న రెండో రాష్ట్రంగా తెలంగాణ ఉందని దానికి అనుగుణంగానే గజ్వేల్‌లో మార్కెట్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించడంతో సాగునీరు ద్వారా సాగు చేసే భూముల్లో పంట మరింత బాగా వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జిన్నింగ్ మిల్లుల సంఖ్య కూడా పెంచారని అన్నారు. ఇంత మంచి మార్కెట్ నిర్మించి ఇస్తున్న సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డిలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ జాన్వెస్లీ, డైరెక్టర్లు, సూపర్వైజర్ మహిపాల్, బాస్కర్ రెడ్డి, నర్సింలు, యాదగిరి, బాల కిషన్ , మతిన్, ప్రవీణ్, రూబెన్, నాయకులు సాయిరెడ్డి, రమేష్ గౌడ్, ఉన్నారు.

మంత్రి సహకారంతో సైక్లింగ్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తాం

- జిల్లా సైక్లింగ్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీనివాసులు, వెంకట నరసయ్య

నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లాలో సైక్లింగ్ క్రీడాభివృద్ధికి మంత్రి హరీశ్ రావు సహకారంతో చేస్తామని, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు పాల్గొనే విధంగా శిక్షణ ఇస్తామని సిద్దిపేట జిల్లా సైక్లింగ్ సంఘం అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జంగపల్లి వెంకట నరసయ్యలు తెలిపారు. తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్‌కు హైదరాబాదులోని నాగారంలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరగగా సిద్దిపేట జిల్లా సైక్లింగ్ సంఘం అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసులు రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగపల్లి వెంకట నరసయ్య కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా సిద్దిపేట జిల్లాలో సైకిల్ క్రీడాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రత్యేకించి ఆర్థిక మంత్రి హరీశ్ రావు చొరవతో ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్ మంజూరు కావడంతో పాటు, పలు రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. పలువురు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, సైక్లింగ్ క్రీడాభివృద్ధికి పాటుపడుతున్న సేవలను చూసి రాష్ట్ర సైక్లింగ్ సంఘంలో వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించడం జరిగిందని తెలిపారు. వీరు ఎన్నిక పట్ల మంత్రి హరీశ్ రావు, సిద్దిపేట జిల్లా క్రీడలు యువజన అధికారి నాగేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు పాల సాయిరాం, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అశోక్, సుజాత, మన్ మోహన్, అశోక్, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నికైన శ్రీనివాసులు, వెంకట నరసయ్యలను అభినందించారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు, బిల్లులు విడుదల చేయాలి

బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ-గజ్వేల్:ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న బోజన మహిళా కార్మికులకు మూడు నెలల వేతనాలు, బిల్లులు చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లు చెల్లించలేదని డిబిఎఫ్ చేపట్టిన సామాజిక పరివర్తన పాదయాత్ర బృందం దృష్టికి తీసుకొచ్చారని వేణు తెలిపారు. బిల్లులు చెల్లించకపొవడంతో మహిళ కార్మికులు కిరాణా సామానుకు అప్పులు తెచ్చి విద్యార్థులకు భోజ నం పెడుతున్నారని గుర్తు చేశారు. అసెంబ్లీ సాక్షిగా వేతనాలు పెంచు తామనే హమిని ప్రభుత్వం నిలబెట్టుకొవాలన్నారు. నెలకు చెల్లించే వెయ్యి రూపాయల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆకలి తీర్చేందుకు మధ్యాహ్న భోజన కార్మికులు చేసిన అప్పులకు వడ్డీ ప్రభుత్వమే చెల్లించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడీ ఉద్యోగులు, ఆశ వర్కర్లు చేస్తున్న సమ్మెలకు డిబిఎఫ్ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు.

ఉద్యమకారుడికి మెదక్ ఎంపీ భరోసా

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండలంలోని తిర్మలాపూర్ గ్రామాన్ని చెందిన ఉద్యమ నాయకుడు వికలాంగుడు శివంది నర్సింహులుకు మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సొంత నిధులతో స్కూటీని పంపిణీ చేశారు. జడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ జడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వికలాంగులుగా పుట్టడం నేరం కాదు వారికి దేవుడు ఆ విధంగా జన్మనిచ్చారు, వికలాంగులను మానవత్వంతో చూడాలి, చిన్నచూపుతో చూడవద్దన్నారు. వికలంగులు దైర్యంగా ఉండి, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలన్నారు. సీఎం కేసీఆర్ వికలాంగుల కోసం రూ.3016ల నుంచి పించన్‌ను రూ.4016లకు పెంచారన్నారు. వికలాంగులను సకలాంగులు పెళ్లి చేసుకుంటే లక్ష, కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష మొత్తం రెండు లక్షలు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం తరపున సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిర్మలాపూర్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఢిల్లీలో సమరయోధులు, అమరుల స్మారక స్థూపం నిర్మాణం

- పోస్టల్ శాఖ అధ్వర్యంలో మట్టి సేకరణ

నవతెలంగాణ-మద్దూరు



అజాద్ కా అమృత మహెూత్సవంలో భాగంగా తెలంగాణ పోరాట యోధులు స్వాతంత్ర సమరయోధుల ఇంటి నుంచి మట్టి సేకరణ పోస్టల్ శాఖ అధ్వర్యంలో చేపట్టారు. మేరీ మిట్టి మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా దూల్మిట్ట మండలంలోని భైరన్ పల్లి గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు నివసించిన గృహాలను సందర్శించి ఇండ్ల నుంచి సరైన విధానంతో మట్టిని సేకరించి దేశమంతటా ఇలా సేకరించిన మట్టితో ఢిల్లీలో స్వాతంత్ర సమరయోధుల స్థూపం నిర్మించడం జరుగుతుందని హనుమకొండ పోస్టల్ సూపరిండెంట్ వి.హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధుల బురుజు నుంచి సేకరించిన ఆ మట్టిని త్వరలో దేశ రాజధాని ఢిల్లీలో స్వాతంత్ర సమరయోధులు అమరవీరుల స్మారకార్థం కేంద్ర ప్రభుత్వం స్తూపం నిర్మించనుందని ఆయన తెలిపారు. ఇదేవిధంగా కుటిగల్, ఆకునురు గ్రామాల నుంచి మట్టిని సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులు, ఏఎస్‌పి రమాదేవి, ఐపిలు హరికృష్ణ, అశోక్ కుమార్, ఎస్‌పిఎం భాస్కర్, మెయిల్ ఓవర్సీర్స్ బిక్షపతి, మల్లారెడ్డి తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

నంగునూరు ఉన్నత పాఠశాలలో ర్యాలీ

నవతెలంగాణ-నంగునూరు

ఆజాద్ కి అమృత్ మహెూత్సవంలో భాగంగా మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో అమృత కలశంకు ప్రత్యేక పూజలు చేసి మట్టిని సేకరించి అమృత కలశంతో పాటు స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను చేత బూని దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే దేశ సమైక్యత కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 30 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

బీజేపీ ఏజెంటులా ప్రవర్తిస్తున్న గవర్నర్ తమిళసై

- వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీలసారం ప్రవీణ్



నవతెలంగాణ-గజ్వేల్

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కుర్ర సత్యనారాయణ, దాసోజు శ్రవణ్‌లను సీఎం కేసీఆర్ ఎంపిక చేసి పంపిస్తే తిరస్కరించడం బడుగు బలహీన వర్గాలను అవమానించడమేనని వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ షీలా సారం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ శాసనసభలో ప్రాతినిధ్యం లేని అల్ప సంఖ్యాక వర్గాలైన ఎరుకల సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణను సీఎం కేసీఆర్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు.. వెంటనే వారిని ఎమ్మెల్సీలుగా ఆమోదించాలని ఆయన కోరారు. దళిత బహుజన గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలు కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

పాఠశాల డ్రైవర్ క్లినర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్‌లో పాఠశాల బస్సులు నడిపిస్తున్న డ్రైవర్స్, క్లీనర్స్‌కు ట్రాఫిక్ సిఐ తిరుపతి ఆదేశాల మేరకు వారి సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం పాఠశాలకు బస్సులు నడుపుతున్న క్లీనర్ డ్రైవర్లకు ట్రాఫిక్ కానిస్టేబుల్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డ్రైవర్స్ యూనిఫామ్ ధరించి బస్సుకు సంబంధించిన ప్రతి డాక్యుమెంటును, డ్రైవింగ్ లైసెన్స్ తమ వద్ద అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వాహనాలను నెమ్మదిగా నడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాయప్ప, డ్రైవర్లు, క్లినర్లు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో కొండాపూర్

- మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతోనే గ్రామాభివృద్ధి





నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గం లోని మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోదపడుతుంది. తెలంగాణ రాష్ట్రం అధికారులకి వచ్చిన తర్వాత అంబేద్కర్ కాలనీ ఆశయాల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చిన్న రాష్ట్రాలు ఏర్పడితే గ్రామాల అభివృద్ధి చెందుతాయని ఉద్దేశంతోనే ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. నేడు గ్రామాల అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో పచ్చని చెట్లు ఎటు చూసినా స్వచ్ఛమైన గాలి క్రీడా ప్రాంగణంతో పాటు అనేక రకాలుగా అభివృద్ధి చెందింది. గ్రామంలో వన నర్సరీ, తెలంగాణ అమరవీరుల స్తూపం నూతనంగా గ్రామంలో పచ్చని చెట్లతో పార్కును ఏర్పాటు చేయడంతో ప్రజలు ఎంతో సంతోషానికి గురవుతున్నారు. గ్రామ సర్పంచ్ పెద్ది కవిత రాజు సహకారంతో గ్రామం మరింత అభివృద్ధి చెందడం జరిగింది. గ్రామంలోని యువత ప్రజా ప్రతినిధులు, స్థానికుల సహకారంతో ఎంతగానో గ్రామం అభివృద్ధి చెందింది. రాష్ట్ర మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు గ్రామాన్ని సందర్శించి ప్రత్యేకంగా నిధులు ఏర్పాటు చేయడంతో పాటు స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడం సంతోషకరంగా ఉందని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. మన ఊరు మనబడి ప్రణాళికంగా భాగంగా పాఠశాలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తూ విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు సర్పంచ్ పెద్ది కవిత రాజు, గ్రామస్తులు రాజ మహేందర్ రెడ్డి, యూత్ సభ్యులు యువజన సంఘం నాయకులు సహకారంతో పార్టీలకు అతీతంగా గ్రామం అభివృద్ధి చెందడం జరిగిందని స్థానికులు తెలుపుతున్నారు.

ప్రజల సహకారమే గ్రామ అభివృద్ధి

గ్రామ అభివృద్ధికి ప్రజలు చాలా సహకారం అందించారు గ్రామంలో యువత యువజన సంఘం సభ్యులు కుల సంఘాల సభ్యుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేశారు వాటికి తోడు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మంత్రి హరీష్ రావుల సహకారం తోనే గ్రామ అభివృద్ధి జరిగింది . గ్రామంలో కొంతమంది నాయకులు గ్రామ అభివృద్ధి కొరకు డొనేషన్ చేస్తూ అభివృద్ధికి సహకరిస్తున్నారు. ప్రజల సహకారంతోనే జిల్లాలో ఉత్తమ సర్పంచ్ గా అవార్డు అందుకోవడం ఎంతో గర్వకారణంగా ఉంది.



- పెద్దికవిత రాజు

హెూప్ హాస్పిటల్‌లో కార్డియాక్ హెల్త్ క్యాంపు



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా హెూప్ హాస్పిటల్‌లో శుక్రవారం కార్డియాక్ హెల్త్ క్యాంపు, ప్రపంచ స్ట్రోక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ క్యాడియాలజిస్ట్ డాక్టర్ అనిల్ 300 మందికి పైగా రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. డాక్టర్ అనిల్ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. తన సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ బాలుర విభాగంలో తొగుటకు ద్వితీయ బహుమతి



నవతెలంగాణ-తొగుట

అండర్ 14 వాలీబాల్ విభాగంలో తొగుట మండలానికి ద్వితీయ బహుమతి సాధించడం గొప్ప విషయమని పిఆర్టియు మండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కనకా రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మండలానికి ద్వితీయ స్థానం సాధించడానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు అందరికీ పిఆర్టియు తొగుట మండల శాఖ పక్షాన కృతజ్ఞతలు, ధన్యవాదములు, శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు బాగా కష్టపడి మన మండల విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో కూడా గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

గాంధీనగర్ వినాయకుడి లడ్డు రూ.61 వేలకు వేలం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గణపతి నవరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి నిమజ్జన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం 5వ వార్డ్ ముట్రాజ్ పల్లి గాంధీనగర్ వినాయకుడి దగ్గర లడ్డు వేలం పాటలో పోటా పోటీగా పాల్గొని రూ61 వేలకు మర్యంటి అనిల్ కుమార్ దంపతులు గణపతి లడ్డు కైవసం చేసుకున్నారు. అలాగే సిరి ఎంక్లెవ్ సరస్వతి బాల గణేష్ విగ్రహం వద్ద వేలంపాటలో రూ. 1,04,999లకు సంజయ్ గుప్త కైవసం చేసు కున్నారు. వాసవి నగర్ సహాయ యూత్ గణపతి రూ.75 వేలు, అన్నపూర్ణ విశ్వేశ్వర దేవాలయం గణపతి లడ్డు రూ.90 వేలు పలికింది. గణపతి లడ్డు తీసుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఈ సారి భారీగా వెలసిన గణపతి విగ్రహాలు గణపతి లడ్డుకు భారీగా వేలం పాట నిర్వహించారు. విఘ్నాలను తొలగించే వినాయకుడు అందరిని చల్లగా చూడాలని స్థానికులు గణపతిని వేడుకున్నారు.

పనికి తగ్గ వేతనం అందడం లేదు

- ఆశా కార్యకర్తల ఆవేదన



నవతెలంగాణ-తొగుట

రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో ముందుండాలని గ్రామాలలో ప్రజల వివరాలు తెలుసుకొని ప్రభుత్వానికి తెలిజేస్తున్న తమకు తగిన వేతనం ఇవ్వడం లేదని ఆశా కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆశాలు చేస్తున్న సమ్మె 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరు వాత 2017 లో ఆశలతో చర్చలు జరిపిన సమయంలో రూ.12 వేల వేతనం ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటిస్తే కాగితాలకే పరిమితం అయిందని ఆరోపించారు. ప్రతి రోజు ఇల్లిల్లు తిరిగి ప్రతి ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి పై అధికారులకు అందిస్తున్న యంత్రాల్లాగా మారి పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమ యంలో స్వంత కుటుంబ సభ్యులు ముందుకు రాకున్నా తమ ప్రాణాలకు తెగించి ప్రతి రోజు బాధితుని వివరాలు సేకరించి పై అధికారులకు తెలియజేసిన విషయం ప్రభుత్వం, అధికారులు మర్చి పోయారా అని ప్రశ్నించారు. రోజు ఏదో ఒక సర్వే పేరుతో ఆశాలకు ఉన్న పరిధిలో తప్పనిసరి తిరగడం తప్పడం లేదన్నారు. ఇంత చేసి తాము రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇన్ని బాధలు భరిస్తూ సేవలు అందిస్తున్న తరుణంలో వేతనాలు పెంచాలని తాము పోరాటం చేస్తే పై అధికారులు వారికి వేతనాలు పెంచితే వారు సరిగా పని చేయరని చెప్పడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సేవలు గుర్తించి కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని కోరారు.

జిల్లాలో కాంగ్రెస్ బలంగా ఉంది

- కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు.
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి.



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని రానున్న ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని తీసుకొని వెళ్తున్నామని ప్రజల నుంచి అపూర్వస్పందన వస్తుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులకు రుణమాఫీ చేయలేకపోయారన్నారు. రైతులకు రుణమాఫీ, గిట్టుబాటు ధరలు అందించడం లేదన్నారు. మాయమాటలు చెప్పి కాలం గడుపుతున్నారన్నారు. మూడు నెలలు క్రితం కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు పరిహారం చెల్లించలేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే రైతుకు మేలైన సౌకర్యాలు కల్పించిన ఘనత ఉందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 9 మండలాల్లో ఇంటింటికి కాంగ్రెస్ ఎన్నికల నాటికి పూర్తి చేస్తామని దీంతో మొదటి దశ ప్రచారం ముగిసినట్లు అవుతుందని ఆయన చెప్పారు. మహిళల, యువకులు, రైతుల నుండి అపూర్వ స్పందన వస్తుందని వారి సమస్యలను వివరిస్తున్నారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ డిక్లరేషన్ ప్రకారం ప్రచారం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.

అక్టోబర్ 2న విఎస్ఎస్ కన్వెన్షన్ ప్రారంభించనున్న మంత్రి



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణం కరీంనగర్ రోడ్‌లోని రంగనాయకుల గుట్ట పక్కన నిర్మించిన వైశ్య సంక్షేమ సమితి కన్వెన్షన్‌ను అక్టోబర్ 2న ఉదయం 11 గంటలకు మంత్రి హరీశ్ రావు ప్రారంభిస్తారని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు తెలిపారు. శుక్రవారం సంఘ సారధులు కొమురవెల్లి అంజయ్య, మురంశెట్టి రాములు, ఆకుల శ్రీనివాస్, కొర్తివాడ లక్ష్మణ్, నందిని శ్రీనివాస్, గంప శ్రీనివాస్, తోట అశోక్, మంకాల నవీన్, గట్టు శ్రీనివాస్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రారంభోత్సవ ఏర్పాట్లను సిద్దిపేట ట్రాఫిక్ డిసిపి ప్రసన్నకుమార్ పర్యవేక్షించారని తెలిపారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, ఎమ్మెల్సీలు కూర రఘోత్తం రెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే బిగల గణేష్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌లు ప్రారంభోత్సవానికి హాజరుకానున్నట్లు తెలిపారు. వైశ్య నేతలు, ప్రజాప్రతినిధులు, వార్డు సంఘాల నేతలు, మహిళలు కుటుంబ సమేతంగా భారీగా సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

నిరుపేద కుటుంబానికి అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

నిరుపేద కుటుంబాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెండే మధు అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం సింగాటం గ్రామనిరుపేద కుటుంబనికి చెందిన సంగి స్వామి యాదవ్ (30) అనారోగ్యంతో ఆకస్మాత్తుగా హైదరాబాద్‌లో మరణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులో అనారోగ్య భారిన పడి మృతి చెందిన స్వామి యాదవ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సాయం అందజేశారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జడ్పీటీసి పంగ మల్లేశంకు తెలుపగ బెండే మధు ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాటికొండ మధు సుధన్ రెడ్డి, చేబర్తి సురేష్ చారి, గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల బుచ్చిరెడ్డి, నర్సాగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, ములుగు మల్లేశం, వార్డు సభ్యులు రాంచెంద్ర రెడ్డి జె.సంతోష్ రెడ్డి, మల్లేశం, బీ యాదగిరి,నరేష్ గౌడ్, దయాకర్ రెడ్డి, స్వామి, రాజమల్లు, కృష్ణారెడ్డి, జైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నారాం రెడ్డి, ప్రహ్లద్ గౌడ్, సాగర్ గౌడ్, కరుణాకర్, సత్తయ్య, స్వామి పాల్గొన్నారు

రసవత్తరంగా సాగిన వాలీబాల్ పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్‌జిఎఫ్ అండర్ 17 విభాగంలో వాలీబాల్ పోటీలు శుక్రవారం రసవత్తరంగా జయశంకర్ స్టేడియంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి సహకారంతో క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. వాలీబాల్ అండర్ 17 విభాగంలో సిద్దిపేట రూరల్ టీం విజయం సాధించగా, గజ్వేల్ రెండో స్థానంలో, దౌల్తాబాద్ మూడో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. అండర్ 14 విభాగంలో గజ్వేల్ విజయం సాధించగా, తొగుట రెండో స్థానంలో, చిన్నకోడూరు మూడో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. క్రీడలు విజయవంతంగా జరగడానికి సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని ప్రభుత్వ దవాఖానలో శుక్రవారం లయన్స్ క్లబ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం, బ్రెడ్, అరటి పండ్లు అందజేశారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య,, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్, రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ,లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజూ ఉదయం ప్రభుత్వ దావఖానాలో రోగులు వారి బంధువులకు అల్పాహారం అందజేశారు. ఇందులో భాగంగా లయన్ జగ్గయ్య రాజు జన్మదినం సందర్భంగా, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో రెండు మాసాల్లో దాదాపు 500 సేవా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లయన్స్ క్లబ్ స్నేహ బృందానికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపి, మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ లయన్స్ క్లబ్ నిరుపేదలకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మతీన్, లయన్ రాం ఫనిదర్ రావు, అజయ్ విరూపాక్ష, నర్సింలు, దొంతుల సత్యనారాయణ, నాగేందర్, ఉప్పల రమేష్, గుడాల నాగేష్, స్వామి, సామ శ్రీధర్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి వారసుడికి సన్మానం



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వింజపల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు తూమోజు నారాయణ మనవడు డాక్టర్ తూమోజు జగదీశ్వరాచారిని శుక్రవారం కరీంనగర్ పోస్ట్ ఆఫీస్ జిల్లా హెడ్ ఆఫీసర్ శివాజీ, అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా మేరి మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 15 వరకు అమరుల స్మారకార్థం వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా మట్టిని సేకరించి ఢిల్లీలో నిర్మించబోయే అమరుల స్థూపం కోసం పంపించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో స్వాతంత్ర్య సమరయోధుల పాత్ర చాలా గొప్పదని, అలాంటి వారిని స్మరిస్తూ యాత్ర నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అధికారులు ఎఎస్పీ కిరణ్ రెడ్డి, ఎన్.రాజు, సిబ్బంది వెంకట శ్రీహరీ, రాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ప్రధానోపాధ్యాయురాలిని సన్మానించిన సర్పంచ్



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తంగళ్ళపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూతన ప్రధానోపాధ్యాయురాలిగా వచ్చిన ఎస్.పద్మను శుక్రవారం గ్రామ సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో ఇంఛార్జీ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసి ప్రమోషన్‌లో భాగంగా ప్రధానోపాధ్యాయురాలిగా వచ్చినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు మంచి బాటలు వేసి ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ బత్తిని సంపత్‌కుమార్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన నగరం సర్పంచ్

- పార్టీ కండువా వేసి ఆహ్వానించిన మెదక్ ఎంపీ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాకలో బీజేపీ కి షాక్ తగిలింది. అక్బర్ పేట భూంపల్లి మండలానికి చెందిన నగరం గ్రామ సర్పంచ్ అరుట్ల స్వరూప శ్రీనివాస్ బీజేపీ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం దుబ్బాక మండలంలోని ఎంపీ స్వగ్రామమైన పోతారంలో మెదక్ ఎంపీ, దుబ్బాక అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మెదక్ ఎంపీ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ హయంలోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం, సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న రోజుల్లో దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న పనులు నచ్చి వారు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జీడి పల్లి రవి, ఎంపీటీసీ చంద్ర సాగర్, పీఏసిఎస్ ఛైర్మెన్ షేర్ల కైలాసం, బీఆర్ఎస్ నాయకులు టేకుపల్లి మల్లారెడ్డి, చింతల కృష్ణ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుడి దురుసు ప్రవర్తన

- ఉపాధ్యాయుడు మాకొద్దంటూ విద్యార్థుల ఆర్తనాదాలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఆర్ట్ ఉపాధ్యాయుడు వేదాంతాచారి అరాచకాలకు పాల్పడుతున్నాడు. పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థి ని అమానుషంగా కొట్టి, గాయపరిచి, నానా బూతులు తిట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం రాళ్ల జనగామ గ్రామానికి చెందిన వజ్జల హర్షవర్ధన్ అనే విద్యార్థి ని మెడపై గత పది రోజుల క్రితం స్కేల్ తో కొట్టడంతో విద్యార్థికి గాయాలయ్యాయి. భయాందోళనకు గురైన విద్యార్థి ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకపోవడంతో గత రాత్రి తీవ్ర జ్వరానికి లోనై పిడుచు రావడంతో తల్లి తండ్రులకు సమాచారం ఇచ్చారు.విద్యార్థి తండ్రి, బాబాయి శుక్రవారం పాఠశాలకు చేరుకొని బాలుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్న సందర్భంలో ఒంటిపై గాయం మరకలు ఉండటంతో ఏమిటని ప్రశ్నించగా ఉపాధ్యాయుడి బండారం బట్టబయలైంది. విద్యార్థి తండ్రి ప్రశ్నించడానికి పాఠశాల కు వెళ్లగా ఉపాధ్యాయుడు వేదాంతా చారి, ప్రిన్సిపల్ అందుబాటులో లేకపోవడంతో వైస్ ప్రిన్సిపల్ ను నిలదీశారు. తన కొడుకుకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయుడు మాకొద్దు

ఉపాధ్యాయుడు వేదాంతా చారి చేసే పనులు, తిట్టే భూతులు, కొట్టే పద్ధతిని చూసి విద్యార్థులు ఈ ఉపాధ్యాయుడు మాకొద్దు అంటూ విద్యార్థులు అక్కడికి వెళ్లిన విలేకరులతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. బయట చెప్పే విధంగా లేకుండా నానా బూతులు మాట్లాడుతున్నాడని విద్యార్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే వేదాంత చారి పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తండ్రి డిమాండ్ చేశారు.వేదంతా చారి పాఠశాల లో లేకపోవడంతో ఫోన్లో వివరణ కోరగా నేను ఏ విద్యార్థిని కొట్టలేదు, తిట్టలేదు అందరితో మర్యాదగా ప్రవర్తిస్తున్నానని తెలిపారు.

సీఎం సహాయం నిధి నిరుపేదలకు వరం



నవతెలంగాణ-జగదేవపూర్:

సీఎం సహాయం నిధి నిరుపేదలకు వరం అని గజ్వెల్ ఏఎంసీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన కాదుర్ల మానస అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు అయ్యాయి. కాగా గజ్వెల్ ఏఎంసీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి సహాయంతో సీఎం సహాయం నిధికి దరఖాస్తు చేసుకోగా లబ్ధిదారులకు 20 వేల రూపాయలు చెక్కు మంజూరైంది. మంజూరైన చెక్కును శుక్రవారం నాడు లబ్ధిదారులు అందించారు. సీఎం కెసిఆర్ ,మంత్రి హరీష్ రావు,ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ,ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సి యాదవ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అందించిన వారిలో ఉప సర్పంచ్ భాస్కర్, బీ ఆర్ యస్ గ్రామ అధ్యక్షులు మధు,మాజీ ఉప సర్పంచ్ రాజు, ఉప్పల్ రెడ్డి, కనకయ్య చిన్న కనకయ్య నర్సింలు, నర్సింలు, వెంకట్ చారీ తదితరులు ఉన్నారు.

శ్రీహరి యదవ్‌ను కలిసిన యాదవ సంఘం అధ్యక్షులు గడ్డం ప్రవీణ్ యాదవ్

నవతెలంగాణ-మర్కుక్:ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరి యాదవ్ పదవీకాలాన్ని మరో ఏడాది పొడిగిస్తూ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఆధార్ సిన్హా గురువారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం యాదవ మహా సభ మర్కుక్ మండలాధ్యక్షులు గడ్డం ప్రవీణ్ యాదవ్ ,జిల్లా అధ్యక్షులు మామిడ్ల అయిలయ్య యాదవ్ తో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం శ్రీహరి యాదవ్ కు పూల గూచ్చాన్ని అందజేసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యాదవ మహాసభ నాయకులు గడ్డం నాగరాజు, అనంతారం వెంకటేష్ యాదవ్,యాదవ మహాసభ నాయకులు తదితరులున్నారు.

హెల్త్ క్యాంపును ప్రారంభించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నంగునూరు

"అయుష్మన్ భవ" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంగునూరు సామాజిక ఆసుపత్రిలో హెల్త్ మేళా క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు ను జడ్పీటీసీ తడిసిన ఉమా వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు మంత్రి హరీష్ రావు సహకారంతో ఆరోగ్య సంక్షేమం కోసం ఇటువంటి క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిద్దిపేట మెడికల్ కళాశాల నుండి ప్రత్యేక వైద్యులు పాల్గొని 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. అవసరమున్నవాళ్లకు మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో నంగునూరు ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్,సోసైటి ఛైర్మన్ కోల రమేష్ గౌడ్,నాయకులు కోల మహేందర్ గౌడ్,తుమ్మ కొలు మహేందర్ రెడ్డి, ఉల్లి మల్లయ్య, రాములు, సంపత్ సిద్దిపేట మెడికల్ కాలేజ్ వైద్యులు డాక్టర్ బాబు, నంగునూరు సామాజిక ఆసుపత్రి వైద్యులు రాకేష్ ,శివకృష్ణ ,నిలోహిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.